


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**కేంద్ర బడ్జెట్‌తో ఏపీ అభివృద్ధికి ఊతం**

- జల్ జీవన్ మిషన్ 2028 వరకు పొడిగింపు
- పోలవరం, విశాఖ ఉక్కుకు నిధులు

6

# మధ్య తరగతికి భారీ ఊరట

- ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు శుభవార్త
- కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా
- వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ ఊరట
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
- బీమా రంగంలో ఎఫ్‌డిఐ 100 శాతానికి పెంపు
- వచ్చే వారం ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంపు
- 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- 8వసారి బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సాధించిన నిర్మలమ్మ

2



బడ్జెట్‌పై మరిన్ని కథనాలు 7,8లో

## 140 కోట్ల ప్రజల ఆశలు తీర్చే బడ్జెట్



- దేశ అభివృద్ధి ప్రస్థానంలో ఇదో మైలురాయి
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రధాని మోదీ అభినందనలు

19

## వికసిత్ భారత్ దిశగా..

కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన సీఎం చంద్రబాబు

5



# సీమ.. ఇక సస్యశ్యామలం



3





- గోదావరి- బనకచర్లతో సీమలో ప్రతి ఎకరాకూ సాగుజలాలు
- సీమలో ఎన్టీఆర్ ప్రాజెక్టులు ప్రారంభిస్తే నేను ముందుకు తీసుకెళ్లా
- గత ప్రభుత్వంలో సాగునీటి రంగం నిర్వీర్యం..
- త్వరలోనే శ్రీనివాసపురం కెనాల్‌కు టెండర్లు పిలుస్తాం
- పెన్షన్ల పెంపుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాం
- 2047నాటికి పేదరికంలేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతా
- చెప్పిన దానికి మించి పనులు చేసి రుణం తీర్చుకుంటాను
- రాష్ట్రానికి 7 నెలల్లో రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
- వైసీపీ వదిలేసిన రూ.22,252 కోట్ల బకాయిలు చెల్లించాం
- గత పాలకులు రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేశారు..
- సంబేపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- వివిధ వర్గాల ప్రజలు, ఐటీ ఉద్యోగులతో సీఎం ముఖాముఖి

# మధ్య తరగతికి భారీ ఊరట

- ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు శుభవార్త
- కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా
- వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ ఊరట
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
- బీమా రంగంలో ఎఫ్‌డిఐ 100 శాతానికి పెంపు
- వచ్చే వారం ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంపు
- 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- 8వసారి బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సాధించిన నిర్మలమ్మ



న్యూఢిల్లీ: లోక్‌సభలో బడ్జెట్‌ను ఎనిమిదోసారి ప్రవేశపెట్టారు కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్. 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ అప్పారావు సూక్తిని ప్రస్తావిస్తూ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించిందని ప్రకటించుకున్నారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన సాగిందని ప్రకటించారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే మాకు స్ఫూర్తి, మార్గదర్శి. త్వరిత, సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ప్రకటించారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులు సహా ఆరు రంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూరికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. హెూమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎస్‌ఈల్లో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనిచ్చారు ఆర్థిక మంత్రి నిర్మల. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలుచేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయించారు నిర్మల. మూలధన వ్యయానికి వడ్డీలేకుండా లక్షలన్నర కోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ ఊరట కల్పించడంతోపాటు, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగిస్తున్నట్టు ప్రకటించారు. బీమా రంగంలో ఎఫ్‌ఐ 100 శాతానికి పెంచుతూ.. గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా కల్పించారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచుతున్నట్టు ప్రకటిస్తూ.. వచ్చే వారం ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు పెట్టనున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

తొలుత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసిన కేంద్రమంత్రి నిర్మలమ్మ.. ఆమెకు బడ్జెట్ ప్రతిని అందించి అనుమతిని తీసుకున్నారు. అనంతరం కేంద్ర బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తీసుకున్నారు. లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ఉపక్రమిస్తున్న తరుణంలోనే విపక్షాల నుంచి గగ్గోలు మొదలైంది. విపక్షాలను పట్టించుకోకుండా నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగాన్ని కొనసాగించడంతో.. విపక్షాలు వాకౌట్ చేశాయి. నిర్మలమ్మ మాత్రం బడ్జెట్ ప్రసంగాన్ని నిరాఘాటంగా కొనసాగించారు. ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమాన్ని కేంద్రమంత్రి ప్రకటించారు. దేశంలో వెనుకబడిన జిల్లాలో వ్యవసాయానికి ప్రోత్సాహం లభిస్తుందని, గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన సాధ్యమవుతుందన్నారు. దీనివల్ల 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

## కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు:

రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని పెంచారు. 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని ప్రకటించారు.

## పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం:

బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు.

కంది, మినుములు, మసూర్లను కొనుగోలు చేయనున్న కేంద్రం.

పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం

అధికోత్పత్తి వంగడాల కోసం ప్రత్యేక జాతీయ మిషన్.

2024 జులైనుంచి వందకుపైగా అధికోత్పత్తి వంగడాలు విడుదల.

పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయస్థాయిలో ప్రత్యేక మిషన్.

పత్తి రైతులకు మేలుచేసేలా దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తి మిషన్.

యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి కొత్త కర్మాగారాలు.

## ఎంఎస్‌ఎంఈలకు వరాలు:

ఎంఎస్‌ఎంఈలకిచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపు.

స్టార్టప్లకు రూ.10 కోట్లనుంచి రూ.20 కోట్లకు పెంపు.

బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం

## ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే పది సూత్రాల్లో రెండోది ఎంఎస్‌ఎంఈ రంగం: నిర్మల

ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్‌ఎంఈల భాగస్వామ్యం.

ఎంఎస్‌ఎంఈలకు వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు.

27 రంగాల్లో స్టార్టప్లకు రుణాల కోసం ప్రత్యేక కార్యాచరణ.

నమోదు చేసుకున్న సూక్ష్మ సంస్థలకు రూ.5 లక్షలతో క్రెడిట్ కార్డు.

సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది 10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు.

ఎంఎస్‌ఎంఈలకు రూ.10 వేల కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్ ఏర్పాటు.

## గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా:

గిగ్ వర్కర్లకు గుర్తింపు కార్డులు.

ఈ-శ్రమ్ పోర్టల్ కింద నమోదు.

పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పన.

కోటిమంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం.

## రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్ల రుణాలు.

మూలధన వ్యయాల కోసం.

50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు.

సంస్కరణలు అమలు చేస్తే ప్రోత్సాహకాలు.

మహిళలు, ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రూ.2కోట్ల టర్మ్ రుణాలు

## కొత్త ఉడాన్ పథకం

మరో 120 రూట్లలో అమలు.

10 ఏళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యం.

బిహార్ గ్రీన్‌ఫోల్డ్ ఎయిర్పోర్టు ఏర్పాటుకు నిర్ణయం.

**ఆర్థిక రంగానికి మూడో ఇంజిన్‌గా పెట్టుబడులు**

క్లీన్ ఎనర్జీ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం.

పరిశ్రమలకు ప్రోత్సాహం కోసం నేషనల్ మానుఫ్యాక్చరింగ్ మిషన్.

**రూ.30వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు**

**వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75వేల మెడికల్ సీట్లు**

**జల్ జీవన్ మిషన్‌కు మరిన్ని నిధులు**

ఈ పథకం కింద 15 కోట్లమందికి రక్షిత మంచినీరు అందించాం.

రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100శాతం మంచినీటి కుళాయిలు.

**వచ్చే వారం ఇన్‌కం ట్యాక్స్ బిల్లు**

**దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు**

**పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు.**

**బీమా రంగంలో ఎఫ్‌ఎఐ 74 శాతం నుంచి 100 శాతానికి పెంపు**

**కృత్రిమ మేధ అభివృద్ధికి రూ.500 కోట్లతో మూడు ప్రత్యేక కేంద్రాలు**

**చిన్నస్థాయి అణు రియాక్టర్ల కోసం జాతీయ అణుశక్తి మిషన్**

2047నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తి లక్ష్యం.

రూ.20 వేల కోట్లతో నేషనల్ న్యూక్లియర్ ఎనర్జీ మిషన్.

2030 నాటికి నాలుగు చిన్న, మధ్యస్థాయి రియాక్టర్ల ఏర్పాటు.

**దేశవ్యాప్తంగా పెట్టుబడుల ఉప సంహరణ, ఆస్తుల విక్రయానికి రెండో ప్రణాళిక**

రూ.25 వేల కోట్లతో నేషనల్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు.

ప్రభుత్వం, ప్రైవేటు పోర్టుల భాగస్వామ్యంతో మారిటైమ్ మిషన్.

వృద్ధి కేంద్రాలుగా పట్టణాల అభివృద్ధికి రూ.లక్ష కోట్లతో ప్రత్యేక మిషన్.

**36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు**

**మిథిలాంచల్ ప్రాంతంలో పశ్చిమ కోసి కెనాల్ నిర్మాణం**

**ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ టూరిజంపై అదనపు శ్రద్ధ**

మెడికల్ టూరిజం ప్రోత్సాహానికి వీసా నిబంధనలు సులభతరం

## విద్యుత్ రంగంలో సంస్కరణల కోసం పంపిణీ సంస్థలకు ప్రోత్సాహకాలు

విద్యుత్ సంస్కరణలకు కీలకంగా రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం

వర్ధమాన ద్వితీయ శ్రేణి నగరాల్లో జీసీసీల ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహం.

## త్వరలో జనవిశ్వాస్ 2.0 బిల్లు

వందకు పైగా కంపెనీ నిబంధనల నేరరహితమే లక్ష్యం

## 4.8 శాతంగా ద్రవ్యలోటు

2024-25 ఆర్థిక సంవత్సరానికి సవరించిన వ్యయం రూ.47.16లక్షల కోట్లు

మూలధన వ్యయం రూ.10.1లక్షల కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సవరించిన ఆదాయ అంచనా రూ.31.47 లక్షల కోట్లు (అప్పులు మినహా)

నికర పన్నుల ద్వారా సమకూరిన ఆదాయం రూ.25.57 లక్షల కోట్లు

ద్రవ్యలోటు జీడీపీలో 4.8 శాతంగా ఉంటుందని అంచనా

వచ్చే ఆర్థిక సంవత్సరానికి నికర అప్పులు రూ.11.54లక్షల కోట్లు ఉంటుందని అంచనా

2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోలోటు అంచనా 4.4శాతం

షిప్ బిల్డింగ్ కోసం కొత్త ఎకో సిస్టమ్ ఏర్పాటు

## సామాజిక సంక్షేమ సర్ ఛార్జ్ తొలగింపు

సెస్సు పడే 82 టారిఫ్ లైన్లపై సామాజిక సంక్షేమ సర్ఛార్జ్ తొలగింపు.

కోబాల్ట్ ఉత్పత్తులు, ఎల్డీ, జింక్, లిథియం అయాన్ బ్యాటరీ తుక్కు సహా 12 క్రిటికల్ మినరల్స్‌కు కస్టమ్స్ సుంకం తొలగింపు.

**మ్యూజియాలు, ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉన్న పురాతత్వ ప్రతుల పునరుద్ధరణకు సాయం**

**జ్ఞానభారత మిషన్ ఏర్పాటు:**

ఐఐటీ, ఐఐఎస్ విద్యార్థులకు రూ.10వేల కోట్ల ఉపకార వేతనాలు

**ఎగుమతులు పెంచేలా ఎంఎస్‌ఎంఈ, వాణిజ్య శాఖల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు**

ఎగుమతుల డాక్యుమెంటేషన్ విషయంలో సహాయం.

ఎగుమతులకు ఉద్దేశించిన ప్రత్యేక వస్తువులకు అదనపు సాయం.

## వృద్ధులకు టీడీఎస్ ఊరట

వడ్డీపై వచ్చే ఆదాయంపై రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంపు

అద్దె ద్వారా వచ్చే ఆదాయంపై రూ.2.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంపు

**భవిష్యత్ ఆహార భద్రత కోసం రెండో జన్యు బ్యాంకు ఏర్పాటు**

**రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు:**

కొత్త పన్ను విధానంలో వర్తింపు

స్టాండర్డ్ డిడక్షన్తో కలుపుకొంటే రూ.12.75 లక్షల వరకు పన్ను సున్నా.

కొత్త పన్ను శ్లాబులు సవరణ

రూ. 0-4 లక్షలు - సున్నా

4-8 - 5%

8-12 - 10%

12-16 - 15%

16-20 - 20%

20-24 - 25%

రూ.24 లక్షల పైన 30 శాతం

## కేంద్ర బడ్జెట్..

## రంగాల వారీగా కేటాయింపులు ఇలా..

***రక్షణశాఖ రూ.4,91,732 కోట్లు***

***గ్రామీణాభివృద్ధి రూ.2,66,817 కోట్లు***

***హెూంశాఖ రూ.2,33,211 కోట్లు***

***వ్యవసాయం, అనుబంధ రంగాలు రూ.1,71,437 కోట్లు***

***ఆరోగ్యం రూ.98,311 కోట్లు***

***పట్టణాభివృద్ధి రూ.96,777 కోట్లు***

***ఐటీ, టెలికాం రూ.95,298 కోట్లు***

***విద్యుత్ రూ.81,174 కోట్లు***

***వాణిజ్యం, పరిశ్రమలు రూ.65,553 కోట్లు***

***సామాజిక సంక్షేమం రూ.60,052 కోట్లు***



# సీమ.. ఇక సస్యశ్యామలం

రాయచోటి (చైతన్య రథం): 'కేంద్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేసి రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాయలసీమలో వాణిజ్య పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తామంటూ, 2019లో అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020 నాటికే హంద్రీనీవా నీరు ఈ ప్రాంతానికి అందించి ఉండేవాడనని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కపైసా ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేసిందని విచారం వ్యక్తం చేశారు. 'తంబళ్లపల్లి నుంచి శ్రీనవాసపురానికి ఒక కెనాల్ వస్తుంది. వీలైనంత తొందరలో టెండర్లు పిలిచి ప్రాజెక్టు పూర్తి చేస్తా'మని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్‌దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధవర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు.

- గోదావరి- బనకచర్లతో సీమలో ప్రతి ఎకరాకూ సాగుజలాలు
- సీమలో ఎన్టీఆర్ ప్రాజెక్టులు ప్రారంభిస్తే నేను ముందుకు తీసుకెళ్లా
- గత ప్రభుత్వంలో సాగునీటి రంగం నిర్వీర్యం..
- త్వరలోనే శ్రీనివాసపురం కెనాల్‌కు టెండర్లు పిలుస్తాం
- పెన్షన్ల పెంపుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాం
- 2047నాటికి పేదరికంలేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతా
- చెప్పిన దానికి మించి పనులు చేసి రుణం తీర్చుకుంటాను
- రాష్ట్రానికి 7 నెలల్లో రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
- వైసీపీ వదిలేసిన రూ.22,252 కోట్ల బకాయిలు చెల్లించాం
- గత పాలకులు రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేశారు..
- సంబేపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- వివిధ వర్గాల ప్రజలు, ఐటీ ఉద్యోగులతో సీఎం ముఖాముఖి



## పేదరికంలేని రాష్ట్రమే లక్ష్యం

2047నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రం సర్వనాశనమైందని, నాటి పాలకులు రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకు తిన్నారని దుయ్యబట్టారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిపోయారన్నారు. వ్యవస్థలను గాడిలో పెడుతూ... కేవలం ఏడు నెలల్లో రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని, రూ.22,252 కోట్ల గత ప్రభుత్వ బకాయిలు చెల్లించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. 'నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మినవాళ్లు బాగుపడ్డారు. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్‌గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటినుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది. భవిష్యత్‌లో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నొవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊళ్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితోపాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు' అని ముఖ్యమంత్రి భరోసానిచ్చారు.



## నాడు ఐటీ... నేడు ఏఐకి ప్రాధాన్యం

ఒకప్పుడు తాను ఐటీని ప్రమోట్ చేశానని, అప్పటికి ఎవరికీ ఐటీపై అవగాహన లేదని సీఎం చంద్రబాబు గతాన్ని గుర్తు చేశారు. అలాంటిది బిల్‌గేట్స్ ఇంటర్నెట్ తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారిందని, ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగానని, హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించానని, ఎన్నో సమావేశాలు నిర్వహించామన్నారు. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. తొమ్మిదేళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లుంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారుండటం గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం

'వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పోలవరానికి రూ12 వేల కోట్లు మంజూరు చేశారని, అమరావతి, విశాఖ, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు నిధులు కేటాయించారన్నారు. 2027నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఒకప్పుడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నాను. నన్ను నమ్మి 35 వేల ఎకరాలను రైతులు ఒక్క పైసా తీసుకోకుండా ఇచ్చారు. నేను గాలిలో మాటలు చెప్పడం లేదు. చేసిన పనుల ఫలితాలు మీరు చూశారు. అమరావతి దేవతల రాజధాని. దేవేంద్రుడు పాలించిన రాజధాని పేరు అమరావతి. రాజధానికి నేను శ్రీకారం చుడితే మూడు ముక్కలాట ఆడారు. స్మశానమని దిగజారి మాట్లాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెన్షన్లతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాం

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి దగా జరిగింది. అడవిపందుల్లా దోచుకున్నారు. తిన్నంత తిని నాశనం చేశారు. రూ.10 లక్షల కోట్లు అప్పుచేసి పోయారు. ఎన్ని కష్టాలున్నా, ఎన్ని ఇబ్బందులున్నా కాపాడతానని నాపై ప్రజలు నమ్మకం పెట్టుకుని గెలిపించారు. పెన్షన్లతో పేదలకు భద్రత వచ్చింది. వారి జీవన ప్రమాణాలు పెరిగాయి. ప్రతి నెలా 64 లక్షలమందికి పెన్షన్ అందిస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ. 32,520 కోట్లు వ్యయం చేస్తున్నాము. దేశంలో ఏ రాష్ట్రమూ ఇంత ఖర్చు చేయడం లేదు. తెలంగాణ రూ.8 వేల కోట్లు, పశ్చిమ బెంగాల్ రూ.5,400 కోట్లు, కర్ణాటక రూ.4,700 కోట్లు, తమిళనాడు రూ.3,780 కోట్లు, గుజరాత్ రూ.1,384 కోట్లు పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు .... ఇలా 28 రకాల వ్యక్తులకు పెన్షన్ అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

## లోకేష్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్

'యువగళం పాదయాత్ర సమయంలో లోకేష్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. అన్న క్యాంటీన్లు పునరుద్ధరించాం. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ.20 వేలు అందిస్తాము. రూ.6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏంచేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు. చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. పెద్దఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. వీటివల్ల 4 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. ఐదేళ్లలో 20 లక్షలమందికి ఉద్యోగాలిస్తాము' అని సీఎం స్పష్టం చేశారు.

## సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణం

ఓవైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'రాయలసీమ నేడు ఇలా అయినా ఉందంటే ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లా. 2014-2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ.64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ముందు చూపుతో ఆలోచించారు, ఎవరివల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారని సీఎం చంద్రబాబు అన్నారు.

చైతన్యరథం





# సంబేపల్లిలో పింఛన్ల సంబరం















చైతన్యరథం


నారావారిపల్లెలో ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ పలకలు

# చంద్రుడి ఇంట సూర్యకాంతి!



తిరుపతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు స్వగ్రామం తిరుపతి జిల్లా నారావారిపల్లెలో విద్యుత్ సౌరభాలు విరబూస్తున్నాయి. పీఎం సూర్యఘర్ పథకం అమలుకు నారావారిపల్లె సమీపంలోని ఎ.రంగం పేట, కందులవారిపల్లె, చిన్నరామా పురం పంచాయతీలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఈ మూడు పంచాయతీల్లో 2300 ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే సీఎం స్వగ్రామం కందులవారి పల్లె పంచాయతీ నారావారిపల్లెలో 25 ఇళ్లకు సౌరపలకలు అమర్చారు. గ్రామంలో ఈ పనులన్నీ ఉగాదిలోపు పూర్తి చేయాలని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పలకలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచితంగా, మిగిలిన వారికి బ్యాంకు రాయితీ కింద రుణంగా ఇస్తున్నారు.

## వికసిత్ భారత్ దిశగా..
## కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన సీఎం చంద్రబాబు



అమరావతి: కేంద్ర బడ్జెట్ 2025ను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామమన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన వెంటనే ఎక్స్ వేదికపై స్పందించిన సీఎం చంద్రబాబు.. పేదలు, రైతుల ఆకాంక్షలకు ప్రాధాన్యత కనిపిస్తోందన్నారు. 'ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోంది. ప్రజానుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి కేంద్రం ఇస్తోన్న ప్రాధాన్యత బడ్జెట్‌లో ప్రతిబింబిస్తోంది. రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించింది. జాతీయ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ కీలక అడుగులు సూచిస్తోంది' అని వ్యాఖ్యానించారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా పనిచేస్తుందని బడ్జెట్‌పై కామెంట్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## కార్పొరేట్‌కు దీటుగా మున్సిపల్ పాఠశాల అభివృద్ధి

**- మంత్రి పొంగూరు నారాయణ**



నెల్లూరు (చైతన్యరథం): కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మున్సిపల్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పుర పాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఉద్ఘాటించారు. శనివారం నెల్లూరు నగరంలోని సంతపేటలోని గుంట బడి(ఆదర్శ పాఠశాల)ని మంత్రి సందర్శించారు. బడి వెనక ఉన్న క్రీడా మైదానంతో పాటు పాడుబడిన భవనాన్ని ఆయన పరిశీలించి పాఠశాల అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో తాను మంత్రిగా ఉన్న సమయంలో మున్సిపల్ పాఠశాలల అభివృద్ధి కోసం అన్ని వసతులను ఏర్పాటు చేశానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2000 మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామన్నారు. తాను 2014లో మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరు నగరంలోని వీఆర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న వీఆర్ హైస్కూల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ తరఫున జూనియర్ కళాశాలను ప్రారంభించామన్నారు. కళాశాలలో విద్యార్థులకు జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి మంచి ఫలితాలు సాధించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మా మీద కక్షతో కళాశాలను నిర్వీర్యం చేసిందన్నారు. తిరిగి వీఆర్ కళాశాలలో నర్సరీ నుండి ఇంటర్ వరకు తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రెండు ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. 2000 మంది విద్యార్థులకు చక్కటి కార్పొరేట్ చదువుతోపాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి గుంట బడితోపాటు స్టోన్‌హౌస్ పేట బీవీఎస్ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గుంట బడిలో క్రీడా మైదానం చెత్త చెదారంతో నిండిపోయి భయంకరంగా తయారైందని, 48గంటల్లో మైదానాన్ని శుభ్రం చేయాలని ఆదేశించామన్నారు. అవసరం అయితే రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. మున్సిపల్ కళాశాలలో కార్పొరేట్ వసతులు ఇస్తూ మిగిలిన పాఠశాలలను ఆధునికరించి మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. నెల్లూరులోని మున్సిపల్ పాఠశాలలో, పార్కుల్లో రెండు కోట్ల విలువచేసే జిమ్ పరికరాలు, క్రీడా పరికరాలు ఈనెల ఐదున నగరానికి చేరుకుంటాయని, ఆయా పాఠశాలలో వాటిని ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# పెన్షన్లు ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్‌దే

- రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచిన సీఎం చంద్రబాబు
- ఉనికి కోసమే వైసీపీ తప్పుడు విమర్శలు
- మంత్రి సవిత స్పష్టీకరణ



పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు ప్రారంభించిన ఘనత దివంగత నందమూరి తారక రామారావుదేనని బీసీ సంక్షేమ, ఈడబ్ల్యుఎస్, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత అన్నారు. శ్రీసత్యసాయిజిల్లా పెనుకొండ మండలం వెంకటాపురం తాండాలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవితమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు అడుగడుగున పూల వర్షం కురిపించి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ పంపిణి చేసిన మంత్రి పలువురితో మాట్లాడారు. సీఎం చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం అధికారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని, చంద్రబాబు చల్లగా ఉండాలని వారంతా ఆనందం వ్యక్తం చేసి దీవించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పెన్షన్లు ప్రారంభించింది దివంగత ఎన్టీఆర్ అని చెప్పారు. 2014లో రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదన్నారు. తిరిగి 2024లో అధికారంలోకి రాగానే రూ.3000 ఉన్న పెన్షన్ 4000 చేసి పేదలకు అండగా నిలిచారన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 64లక్షల మందికి 17వేల కోట్ల రూపాయలు, సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 2, 63,000 మందికి 114 కోట్ల రూపాయలు, పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 41 వేల మందికి 17 కోట్ల 62 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వెంకటాపురం తండాలో 42 మంది గాను 1లక్ష 78,000 రూపాయలు అందజేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం త్వరలో ప్రారంభిసామని చెప్పారు. ఇప్పటికే ఉచిత ఇసుకను అందజేస్తున్నామని, ఇంటర్ కాలేజ్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్నం భోజనం పెడుతున్నామని గుర్తుచేశారు. రానున్న విద్యాసంవత్సరంలో పాఠశాలలు తెరిచేలోగా విద్యార్థులకు తల్లికి వందనం, అదేవిధంగా రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం అమలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం, రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటన అనంతరం రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పెనుకొండ పట్టణాన్ని సుందరీకరణం చేయబోతున్నామని, ఫోకస్ లైట్లతో పాటు మున్సిపాలిటీలో నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కారణంగా ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్నామని బెంబేలెత్తుతున్న వైసీపీ నేతలు ఉనికి కోసమే తప్పుడు విమర్శలు చేస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మీనోత్సవం

- పాల్గొన్న మంత్రులు గొట్టిపాటి, డోలా
- 20 లక్షల చేపపిల్లలను విడిచిపెట్టిన మంత్రులు
- వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును సర్వనాశనం చేసిందని మంత్రుల ధ్వజం
- కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టీకరణ




మద్దిపాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలంలోని గుండ్లకమ్మ రిజర్వాయర్ దగ్గర ఏపీ ప్రభుత్వం శనివారం మీనోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరువురు మంత్రులు రిజర్వాయర్‌లో చేపపిల్లలను వదిలిపెట్టారు. మొత్తంగా గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో 20 లక్షలకు పైగా చేపపిల్లలను విడిచిపెట్టారు. ఈక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టుపై ఆధారపడి చాలా మంది ప్రజలు జీవిస్తున్నారన్నారు.గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును సర్వనాశనం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లు విరగ్గొట్టి అక్రమ ఇసుక తవ్వకాలతో కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.పది కోట్లు ఖర్చుతో గేట్లను అమర్చుతోందని పేర్కొన్నారు. అతి త్వరలోనే గుండ్లకమ్మ నిర్వాసితుల కు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తుంగభద్ర వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయడు తీసుకున్న చర్యలు చరిత్రలో మిగిలిపోతాయని కొనియాడారు. అటు కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర విషయంలో చేతులెత్తేసినా మన మంత్రులు రామానాయుడు, పయ్యావుల కేశవ్‌లు యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టుల నిపుణుడు కన్నయ్యనాయుడితో కలిసి వెళ్లి గేట్లు బిగించి తుంగభద్ర ఆయకట్టు రైతాంగాన్ని కాపాడారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పులిచింతల గేట్లు, ఏకంగా అన్నమయ్య ప్రాజెక్టే కొట్టుకుపోయాయన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలి కొదిలేసిందన్నారు. 7నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, రోడ్లపై గుంతలు పూడ్చడం, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు.తమపై నమ్మకంతో ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు జవాబు దారీతనంతో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

ఈసందర్భంగా మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల గేట్ల మరమ్మత్తులకు, కనీసం గ్రీజుకూ డబ్బులివ్వలేదని ధ్వజమెత్తారు. దీంతో గేట్లు కొట్టుకుపోయి, అపార నష్టం జరిగిందన్నారు. గేట్లు కొట్టుకుపోవడం కారణంగా లక్షలాది రూపాయల విలువైన మత్స్య సంపద కొట్టుకపోయింది. నీరు వృథాగా పోవ డంతో రైతుల పొలాలు ఎండిపోయాయి. మత్స్యకారుల్లో ఎక్కువ భాగం గిరిజనులే ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొట్టుకుపోయిన గేట్లకు మరమ్మత్తులు చేశాం. ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలు గమనించాలి. 7 నెలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. భవిష్యత్తులో ఈ రిజర్వాయర్ సంతనూతలపాడు, ఒంగోలు, అద్దంకి వాసులకు ప్రధాన వనరుగా మారుతుంది. ఈ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసమే పనిచేస్తుంది. ఇది రైతుల పక్షపాత ప్రభుత్వమని అని మంత్రి డోలా అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో ఏపీ అభివృద్ధికి ఊతం

**జల్ జీవన్ మిషన్ 2028 వరకు పొడిగింపు - పోలవరం, విశాఖ ఉక్కుకు నిధులు**





అమరావతి (చైతన్యరథం): కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి భారీగానే నిధులు కేటాయించారు. అంతే కాకుండా జల్‌జీవన్ మిషన్ పనులను 2028 వరకు పొడిగించటం రాష్ట్రానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పథకానికి గత జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకుపోవటంతో వేలకోట్ల రూపాయల కేంద్ర నిధులు వెనక్కి వెళ్లాయి. ఇప్పుడు ఆ పథకాన్ని పొడిగించటంతో ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందివ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యసాధనకు ఉపకరిస్తుంది. ఇక విశాఖ ఉక్కుకు, పోలవరానికి బడ్జెట్ ఊపిరిపోసింది. పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి అయిన ఆ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసే అవకాశం లభించింది. విశాఖ ఉక్కు పరిశ్రమకి రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టం చేశారు. వైసీపీ విధ్వంస పాలనతో రెక్కలు విరిగిన పక్షిలా ఉన్న ఏపీకి బడ్జెట్‌లో అధిక కేటాయింపులు చేయడం సంతోషించదగ్గ విషయం.

**నేరుగా ఏపీకి కేటాయించిన నిధులు**

| | |
|---|---|
| పోలవరం ప్రాజెక్టుకు | రూ.5,936 కోట్లు |
| ప్రాజెక్టు నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా మరో | రూ.12,157 కోట్లు |
| విశాఖ స్టీల్ ప్లాంట్‌కు | రూ.3,295 కోట్లు |
| విశాఖ పోర్టుకు | రూ.730 కోట్లు |
| ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి | రూ.162 కోట్లు |
| జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు | రూ.186 కోట్లు |
| లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్‌కు మద్దతుగా | రూ.375 కోట్లు |
| రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి | రూ.240 కోట్లు |
| ఏపీ ఇరిగేషన్ లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు రెండో దశకు | రూ.242.50 కోట్లు |

ఇవి కాకుండా గత ఐదేళ్లు జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవటంతో వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులు కోల్పోవాల్సి వచ్చింది. కేంద్ర పథకాల్లో వాడుకునే వారికి వాడుకున్నంత వెసులుబాటు ఇస్తుంది కేంద్ర ప్రభుత్వం. మనది డబుల్ ఇంజిన్ సర్కారు కాబట్టి ఎంపీలను సమన్వయం చేసుకొని నిధులు రాబట్టుకొని పనిచేయించు కొంటే వ్యవసాయ రంగం, ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లు, బొమ్మల తయారీ, సోలార్, ఈవీ, బ్యాటరీ, పరిశ్రమలు, మెడికల్ కాలేజీలు, మెడికల్ టూరిజం, తాగు నీరు, ఎయిర్‌పోర్టులు, పట్టణాల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌ను చక్కగా వాడుకోవచ్చు.

## బడ్జెట్.. మధ్య తరగతికి భారీ ఊరట



- జల్‌జీవన్ మిషన్ పొడిగింపుతో ఏపీకి మేలు
- కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

ఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వడం చరిత్రాత్మకమని కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు అన్నారు. ఈ తరహా నిర్ణయం గతంలో ఎప్పుడూ తీసుకోలేదని చెప్పారు. దీంతో మధ్యతరగతికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ నిర్ణయం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హర్షించాల్సిన విషయమన్నారు. బడ్జెట్‌పై ఏపీకి చెందిన కూటమి ఎంపీలు నిర్వహించిన మీడియా సమావేశంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ .. అంటూ గురజాడ అప్పారావు మాటలను గుర్తుచేస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించడం తెలుగువారందరికీ గర్వకారణమని రామ్మోహన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు దఫాలుగా కేంద్రంతో సీఎం చంద్రబాబు సంప్రదింపులు జరిపారన్నారు. జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టే పనుల గడువు ముగుస్తున్నందున వాటిని పొడిగించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారని, బడ్జెట్లో ఆ మేరకు నిర్మలా సీతారామన్ ప్రకటించారని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పనులను 2028 వరకు పొడిగించారన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగు నీరు అందించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. గత ప్రభుత్వం రూ.15వేల కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించుకోలేదని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో ప్రాధాన్యం కల్పించారని.. దీని ద్వారా ఏపీకి ప్రయోజనాలు దక్కనున్నాయని తెలిపారు. ఉడాన్ పథకాన్ని మరో 10 ఏళ్ళు పొడిగించడంపై నిర్మలా సీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, తదితరులు పాల్గొన్నారు.

## తోలు ఉత్పత్తుల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన

**- పాల్గొన్న మంత్రి డోలా, లిడ్‌క్యాప్ ఛైర్మన్ మాణిక్యాలరావు, ఎమ్మెల్యే ముత్తుముల**



గిద్దలూరు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం, యడవల్లి గ్రామంలో తోలు ఉత్పత్తుల తయారీ పరిశ్రమ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

లిడ్ క్యాప్ నుండి ప్రాజెక్ట్ కోసం రూ.6 కోట్లు, రోడ్ల నిర్మాణానికి మంత్రి నిధుల నుండి రూ.కోటి రూపాయలు విడుదల చేశారు. నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించారు.

## చిత్తడి నేలలు పరిరక్షించుకోవాలి

**- ఉప ముఖ్యమంత్రి పవన్**



అమరావతి (చైతన్యరథం): ప్రకృతిలో అత్యంత విలువైన పర్యావరణ వ్యవస్థల్లో అత్యంత ప్రధానమైన చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పర్యావరణంలో చిత్తడి నేలల ప్రాధాన్యాన్ని అందరం గుర్తించాలన్నారు. ఇవి సహజ నీటి శుద్ధి కేంద్రాలు. కార్బన్ నిల్వ కేంద్రాలు. వర్షపు నీటిని భూగర్భానికి చేరుస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే అసాధారణమైన ప్రదేశాలు. ఈ భూములు భూకంప ఉధృతిని తగ్గించడంలో, వాతావరణ మార్పులను నియంత్రించడంలో, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25,000 పైగా చిత్తడి నేలలు ఉన్నాయి. వీటిలో ప్రముఖమైనది కొల్లేరు సరస్సు. ఇది రామ్‌సర్ సైట్‌గా గుర్తింపు పొందిన భారతదేశంలోని అతి పెద్ద మంచినీటి సరస్సుల్లో ఒకటి. అలాగే పులికాట్ సరస్సు దేశంలో రెండవ అతి పెద్ద ఉప్పునీటి సరస్సు. సముద్ర జీవజాలానికి కీలకమైన ఉప్పుటేరు ఆవరణ వ్యవస్థ కూడా ఉంది.

ఈ భూములు పక్షుల సంరక్షణకు, మత్స్య సంపదకు మాత్రమే కాదు... వ్యవసాయానికి సైతం ఉపయోగపడుతూ వేలాది మంది ప్రజలకు జీవనాధారం గా నిలుస్తున్నాయి. ఈ విలువైన వనరులను రక్షించడానికి కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. ఆక్రమణలను నివారించేందుకు, భౌగోళిక పరిమితులను కచ్చితంగా నిర్ధారించేందుకు కృషి జరుగుతోంది. అయితే, పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు... మన అందరి బాధ్యత. దానిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి. స్వప్రయోజనాలను తగ్గించుకోవడం ద్వారా మాత్రమే ప్రకృతిని కాపాడగలం. ప్రతి చిన్న ప్రయత్నం సమష్టిగా మొదలైతే పెద్ద మార్పుకు దారి తీస్తుంది. అవగాహన, ప్రామాణికమైన పద్ధతులు, ప్రకృతిపట్ల గౌరవం కలిగినప్పుడు మాత్రమే ఈ విలువైన పర్యావరణ వ్యవస్థలను రాబోయే తరాలకు అందించగలం. భవిష్యత్తు కోసం ఇప్పుడే కార్యాచరణ ప్రారంభిద్దామని పవన్ పిలుపు ఇచ్చారు.



# రైతులకు రుణాలు.. సాగుకు రాయితీలు

ఢిల్లీ: ఆర్థిక వృద్ధికి కీలకమైన వాటిలో వ్యవసాయం ఒకటని బడ్జెట్ ప్రసంగంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఉటంకించారు. ఆహార భద్రత లక్ష్యంతో.. సులభంగా రుణాలు అందేలా, వ్యవసాయ రంగంలో నిరుద్యోగితను పరిష్కరించేలా, వలసలు తగ్గించేలా, సాంకేతికతను మరింత అందుబాటులోకి తెచ్చేలా మంత్రి ప్రకటనలు చేశారు.

పీఎం ధన ధాన్య కృషి యోజన..

తక్కువ ఉత్పాదకత, పంట దిగుబడి మధ్యస్థంగా ఉండే వెనకబడిన 100 జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందించే పీఎం ధన ధాన్య కృషి యోజన పథకాన్ని కేంద్రం ప్రకటించింది. దీనికింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయి. గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, పంచాయతీ, బ్లాక్‌స్థాయిల్లో పండించిన పంట నిల్వలను పెంచడం ద్వారా 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూర్చడం దీని లక్ష్యం. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఊతమిచ్చేలా అవకాశాలను సృష్టించడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. పొట్టచేత పట్టుకొని వలస పోయేవారిని తగ్గించగలుగుతామన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు..

రైతులకు పంట సాగు కోసం పెట్టుబడులు అవసరమైనప్పుడు అధిక వడ్డీ రేట్లతో అప్పులు చేయకుండా తక్కువ వడ్డీకే సమయానుసారం రుణాలు అందిస్తాయి కిసాన్ క్రెడిట్ కార్డులు. దీని పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు. వ్యవసాయం, మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో రైతులు, అవసరమైన పరికరాల కొనుగోలు, ఇతర ఖర్చులకు స్వల్పకాలిక రుణం పొందొచ్చు. దీంతో 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనుంది.

పప్పుధాన్యాల కోసం ఆత్మనిర్భరత మిషన్..

వంట నూనెల్లో స్వయంసమృద్ధి కోసం ఎడిబుల్ ఆయిల్‌సీడ్ నేషనల్ మిషన్‌ను అమలుచేయనుంది. కంది, మినుములు, మసూర్లో స్వయంసమృద్ధి కోసం ఆరేళ్ల కాలానికి మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్‌ను ప్రభుత్వం తీసుకురానుంది. దీనికింద తమతో ఒప్పందాలు చేసుకున్న రైతుల నుంచి కేంద్ర ఏజెన్సీలు పప్పులను కొనుగోలు చేస్తాయి.

# మూలధన వ్యయం రూ.11.21 లక్షల కోట్లు

## -స్వల్పంగా పెరిగిన మొత్తం



ఢిల్లీ: బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం మరోసారి మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగానూ మూలధన వ్యయాల కోసం రూ.11.21 లక్షల కోట్లు ఖర్చు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. గత ఆర్థిక సంవత్సరం కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం పెరిగింది కొంచమే కావడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగానూ గత బడ్జెట్లో కేంద్రం రూ.11.11 లక్షల కోట్లను మౌలిక వసతుల కల్పనకు కేటాయించింది. సవరించిన అంచనాల ప్రకారం అందులో రూ.10.18 లక్షల కోట్లు మాత్రమే వెచ్చించింది. అంటే దాదాపు రూ.93 వేల కోట్లను ఖర్చు చేయడంలో వెనకబడింది. గతేడాది లోక్‌సభ ఎన్నికలు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు కారణంగా దాదాపు 2-3 నెలల పాటు ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో ఆశించిన మేర ఖర్చు జరగలేదు.

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మొదటినుంచి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ వస్తోంది. ముఖ్యంగా కొవిడ్ మహమ్మారి విస్తరించిన తర్వాత దీనిపై ప్రత్యేక దృష్టిసారించింది. ఇది దేశ వృద్ధికి ఊతం అందించింది. ఫలితంగా గత మూడేళ్లలో దేశం 7 శాతానికి పైగా వృద్ధి సాధించేందుకు కారణమైంది. 2020-21 ఆర్థిక సంవత్సరానికిగానూ కేంద్రం రూ.4.39 లక్షల కోట్లు కేటాయించింది. ఆ తర్వాతి సంవత్సరం కేటాయింపులను 35శాతం పెంచి రూ.5.54 లక్షల కోట్లకు చేర్చింది. 2022-23లో మరో 35 శాతంపెంచి రూ.7.5 లక్షల కోట్లుగా ప్రకటించింది. ఆ తర్వాత ఆర్థిక సంవత్సరంలో దాన్ని 37.4 శాతం పెంచి రూ.10 లక్షల కోట్లకు చేర్చింది.

# బీహారుపై వరాల జల్లు!

ఢిల్లీ: కేంద్రంలో ఎన్డీయే కూటమిలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా బిహార్‌పై వరాల జల్లు కురిపించారు. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న ఆ రాష్ట్రానికి వార్షిక పద్దులో ప్రత్యేక స్థానం దక్కింది. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పని చేయనుంది."బీహార్లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా బోర్డ్ చూస్తుంది" అని మంత్రి వెల్లడించారు.

బిహార్‌లోని మిథిలాంచల్ ప్రాంతంలో 50,000 హెక్టార్లకు ప్రయోజనం చేకూర్చే వెస్టర్న్ కోసి కెనాలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. ఐఐటీ పట్నా సామర్థ్యాన్ని మరింత పెంచుతామన్నారు. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ దిశగా బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బిహార్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు.

దీనిద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు అందనుంది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో ఎన్నికలు ఉన్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ పార్టీ జేడీయూతో కలిసి భాజపా అధికారంలో ఉంది. ఆ జేడీయూ కేంద్రంలోని ఎన్డీయేలో కీలక భాగస్వామి. బిహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదని తేల్చిచెప్పిన కేంద్రం.. ఎన్నికల ముందు ఇలా వరాల జల్లు కురిపించింది. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా రహదారుల అభివృద్ధి, గంగానది రెండు లైన్ల వంతెన నిర్మాణం, విద్యుదుత్పత్తి కేంద్రం వంటి పలు ఆర్థిక వరాలు ఇచ్చింది.

# అదనంగా.. కోటిమందికి నో టాక్స్!




ఢిల్లీ: వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ కేంద్ర బడ్జెట్లో కీలక ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటిమందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఈమేరకు బడ్జెట్ ప్రసంగం తర్వాత ఆమె తాజాగా మీడియాతో మాట్లాడారు. "బడ్జెట్లో ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏమీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు" అని నిర్మలమ్మ వెల్లడించారు.

"ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనంనుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బడ్జెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్టు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం. అవసరమైన మూలధన వ్యయం కల్పించాం" అని ఆర్థిక మంత్రి వివరించారు.

# రూపాయి రాక.. పోక!





దేశంలో వేతన జీవులకు భారీ ఊరట కలిగేలా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అయితే, పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయానికి భారీగా గండి కొట్టే పరిస్థితులు కనిపిస్తున్న నేపథ్యంలో.. వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి వచ్చే మొత్తం ఆదాయాన్ని ఓ రూపాయిగా పరిగణిస్తే.. ఎంత వస్తుంది.. ఎంత పోతుంది అన్న లెక్కలు పరిశీలించొచ్చు.

**రూపాయి రాక ఇలా..**

రుణాల తీసుకోవడం ద్వారా 24 శాతం, ఆదాయపు పన్ను 22 శాతం, జీఎస్టీ, ఇతర పన్నులు 18 శాతం, కార్పొరేషన్ ట్యాక్స్ 17 శాతం, నాన్ ట్యాక్స్ రిసీట్స్ 9 శాతం, కేంద్ర ఎక్సైజ్ సుంకాలు 5 శాతం, కస్టమ్స్ 4 శాతం, నాన్ డెబిట్ క్యాపిటల్ రిసీట్స్ ఒక శాతం చొప్పున ఆదాయం సమకూరనుంది.

రూపాయి పోక

పన్నులు, ఇతర సుంకాల్లో రాష్ట్రాల వాటా 22శాతం, వడ్డీ చెల్లింపులు 20 శాతం, కేంద్ర ప్రభుత్వ రంగ పథకాల నిర్వహణ కోసం 16 శాతం, కేంద్ర ప్రాయోజిత పథకాల కోసం 8 శాతం, ఆర్థిక సంఘానికి కేటాయింపులు 8శాతం, ఇతర ఖర్చులు 8 శాతం, దేశ రక్షణకు 8 శాతం, సబ్సిడీలు 6శాతం, పింఛన్ల కోసం 4శాతం చొప్పున ఖర్చు చేయనున్నారు.



# 74 నిమిషాలు ఏకధాటిగా.. రికార్డులు సృష్టిస్తున్న నిర్మలమ్మ





ఢిల్లీ: దేశ ఆర్థిక ప్రగతిలో ఎంతో కీలకమైన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయులు భవిష్యత్తును నిర్దేశించే కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. తర్వాత పి.చిదంబరం, ప్రణబ్ ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు.

ఎక్కువసార్లు పార్లమెంట్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రిగానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాలపాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండటంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాలపాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతి పెద్దది. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాలపాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 74 నిమిషాలపాటు ప్రసంగించారు.

# ధరలు తగ్గేవీ.. పెరిగేవీ

ఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా తయారీరంగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర బడ్జెట్లో పలు ప్రకటనలు చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సమ్మిళిత అభివృద్ధి, పరిశ్రమలకు మద్దతు ఇచ్చేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొన్ని వస్తువులపై సుంకాలను తగ్గించారు. దీంతో ఎలక్ట్రానిక్స్, కీలక ఔషధాల ధరలు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువులపై మాత్రం కస్టమ్స్ డ్యూటీని పెంచారు. అంటే ప్రస్తుత బడ్జెట్‌తో దేశంలో ఏయే వస్తువుల ధరలు తగ్గనున్నాయి..? వేటి ధరలు పెరగనున్నాయంటే..

**తగ్గేవి ఇవి..**

క్యాన్సర్, దీర్ఘకాల వ్యాధులను నయం చేసే 36 రకాల ఔషధాలను బేసిక్ కస్టమ్స్ డ్యూటీ నుంచి పూర్తిగా మినహాయించారు. దీంతో ఈ మందుల ధరలు దిగి రానున్నాయి. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో ఉపయోగించే ఓపెన్ సెల్స్, ఇతర పరికరాల బేసిక్ కస్టమ్ సుంకాన్ని 5 శాతానికి తగ్గించారు. కోబాల్ట్ పౌడర్, లిథియం అయాన్ బ్యాటరీ తుక్కు, లెడ్, జింక్ సహా 12 రకాల క్రిటికల్ మినరల్స్‌ను కస్టమ్స్ సుంకం నుంచి మినహాయించారు. ఈవీ బ్యాటరీ తయారీలో ఉపయోగించే 35 రకాల ముడిపదార్థాలు, మొబైల్ ఫోన్ తయారీ బ్యాటరీలో వినియోగించే 28 అదనపు పరికరాలను పన్ను మినహాయింపు వస్తువుల జాబితాలో చేర్చారు. దీంతో ఈవీలు, మొబైల్స్ ధరలు దిగి రానున్నాయి. వెట్ బ్లూ లెదర్‌ను కస్టమ్స్ సుంకం నుంచి మినహాయించారు. దీంతో లెదర్ బూట్లు, బెల్టు, జాకెట్ల ధరలు తగ్గనున్నాయి. శీతలీకరించిన చేపల ముక్కలపై కస్టమ్స్ సుంకాన్ని 30 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. నిర్మాణరంగంలో ఉపయోగించే పాలరాయి, ట్రావర్టిన్ వంటి వాటిపై కస్టమ్స్ సుంకాన్ని 40శాతం నుంచి 20 శాతానికి తగ్గించారు. ముడి గ్రానైట్ లేదా ముక్కలుగా చేసిన గ్రానైట్‌పై సుంకాన్ని 40శాతం నుంచి 20 శాతానికి కుదించారు. ఆహార పదార్థాలు, శీతల పానీయాల ఉత్పత్తిలో వినియోగించే సింథటిక్ ఫ్లేవరింగ్ పదార్థాలపై సుంకాన్ని 100 శాతం నుంచి 20శాతానికి తగ్గించారు. దిగుమతి చేసుకునే ఖరీదైన కార్లు, దిగుమతి చేసుకునే ఖరీదైన మోటార్ సైకిళ్లు, దిగుమతి చేసుకునే వ్యాన్లు, బస్సులు, 1600సీసీ సామర్థ్యం ఉన్న మోటార్ సైకిళ్లు, ఎలక్ట్రానిక్ బొమ్మల విడిభాగాలు, ఆభరణాలు, స్వర్ణకారుల ఉత్పత్తుల ధరలు దిగిరానున్నాయి.

**పెరిగేవి ఇవే..**

ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేపై సుంకాన్ని 10శాతం నుంచి 20శాతానికి పెంచారు. దీంతో టీవీల ధరలు పెరిగే అవకాశం ఉంది. దేశీయ టెక్స్‌టైల్ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు.. అల్లికల దుస్తులపై కస్టమ్స్ సుంకాన్ని 10శాతం నుంచి 20శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే కొవ్వొత్తులు, విలాసవంత పడవలు, పీవీసీ (పాలీవినైల్ క్లోరైడ్) ఉత్పత్తుల, దిగుమతి చేసుకునే పాదరక్షలు, స్మార్ట్ మీటర్లు, సోలార్ బ్యాటరీల ధరలు పెరగనున్నాయి.

# ఉడాన్‌కు రెక్కలు..



ఢిల్లీ: మధ్యతరగతి ప్రజలూ విమానాల్లో ప్రయాణించేందుకు వీలుగా తీసుకొచ్చిన ఉడాన్ పథకం ఇప్పటివరకు 619 రూట్లలో 88 ఎయిర్ పోర్టులతో అనుసంధానమైంది. మరో 120 రూట్లలో అమలుచేయనున్నట్లు తాజా బడ్జెట్‌లో పేర్కొన్నారు. హెలిప్యాడ్లు, కొండ ప్రాంతాల్లో చిన్న ఎయిర్‌పోర్టులకు సహకరిస్తుందని తెలిపారు. మొత్తంగా 10 ఏళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. బిహార్‌లో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేయనున్నారు. పట్నా ఎయిర్‌పోర్టు, బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు విస్తరణకు ఇవి అదనం.

తయారీ, మౌలిక రంగాలకు..

మేక్‌ఇన్ ఇండియాను మరింత బలోపేతం చేసేందుకుగాను నేషనల్ మ్యానుఫాక్చరింగ్ మిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. అస్సాంలోని నమ్రూప్లో 1.27 లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన యూరియా ప్లాంటును ఏర్పాటుచేస్తామని చెప్పారు. సోలార్ ఫొటో వోల్టాయిక్ (పీవీ) సెల్స్, ఎలక్ట్రోలైసెర్స్, గ్రిడ్ స్కేల్ బ్యాటరీల తయారీ కోసం కృషి చేస్తామన్నారు. ఆవిష్కరణలు, సృజనాత్మకత పెంపొందించేందుకుగాను 50 వేల అటల్ టింకరింగ్ ల్యాబ్లు ఏర్పాటు చేయనున్నారు.

# గిగ్‌కు భరోసా..!




ఢిల్లీ: ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫాం సేవల కోసం తాత్కాలికంగా ఉపయోగించుకొనే గిగ్ వర్కర్ల సంఖ్య 2030నాటికి 2.3 నుంచి 3 కోట్లకు చేరనున్నట్లు అంచనా. ఆర్థిక వ్యవస్థలో వీరికు న్న ప్రాధాన్యం దృష్ట్యా.. ఐడీ కార్డుల జారీ, ఈశ్రమ్ పోర్టల్లో రిజిస్ట్రేషన్‌కు అనుమతించనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్యబీమా పొందనున్నారు. దీంతో కోటిమంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా. పీపీపీ పద్ధతిలో సామాజిక భద్రత కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

ఎంఎస్‌ఎంఈలకు వరాలు

ఆర్థిక వ్యవస్థను ముందుకునడిపించే ఇంజిన్లలో ఒకటిగా భావించే సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమ వర్గాలపై వరాలు కురిపించారు. ఎంఎస్‌ఎంఈలకు రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచారు. వచ్చే ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు అదనంగా రుణాలు ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. స్టార్టప్‌లకు ఇచ్చే రుణాలను రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఉన్న స్టార్టప్‌ల కోసం రూ.10వేల కోట్లతో నిధి ఏర్పాటుచేయనున్నా రు. ప్రస్తుతం దేశంలో కోటి ఎంఎస్‌ఎంఈలు ఉండగా.. ఏడున్నర కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. తయారీ రంగంలో 36 శాతం వాటా ఈ రంగానిదే.

# భారీగా పెరిగిన జీఎస్టీ..




ఢిల్లీ: దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు మరోసారి భారీగా పెరిగాయి. దేశీయ ఆర్థిక కార్యకలాపాలు పెరగడంతో 2025 జనవరిలో జీఎస్టీ ఆదాయం 12.3శాతం పెరిగి రూ.1.96 లక్షల కోట్లకు చేరినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. ఇందులో దేశీయ లావాదేవీలతో సమకూరిన జీఎస్టీ 10.4 శాతం పెరిగి రూ.1.47 లక్షల కోట్లకు చేరగా.. దిగుమతి వస్తువులపై విధించిన పన్నుల నుంచి వచ్చిన రెవెన్యూ 19.8శాతం పెరిగి రూ.48,382 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నాయి. ఈ ఏడాది జనవరిలో మొత్తంగా జీఎస్టీ ఆదాయం రూ.1,95,506 కోట్లుగా ఉండగా.. గతేడాదితో పోలిస్తే 12.3శాతం పెరగడం విశేషం. ఇదే కాలంలో రిఫండ్స్ కింద రూ.23,853 కోట్లు విడుదల చేశారు. రిఫండ్స్ తర్వాత సవరణ చేసిన జీఎస్టీ వసూళ్లు రూ.1.72కోట్లుగా ఉన్నట్లు గణాంకాలు పేర్కొన్నాయి. జీఎస్టీ వసూళ్లలో నమోదైన ఈ స్థిరమైన పెరుగుదల ఆర్థిక వృద్ధిలో పెరుగుదలను సూచిస్తోందని కేపీఎంజీ ఇన్డైరెక్ట్ ట్యాక్స్ హెడ్ అభిషేక్ జైన్ తెలిపారు. ముఖ్యంగా, అధిక రిఫండ్లు ఉన్నప్పటికీ వసూళ్లలో పెరుగుదల ప్రశంసనీయమన్నారు.

# వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

## - ఉప ముఖ్యమంత్రి పవన్



అమరావతి (చైతన్యరథం): దేశ సమ్మిళిత అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలిపేందుకు వికసిత్ భారత్ విజన్‌ను ప్రకటించారన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ లక్ష్య సాధనకు అనుగుణంగానే ఉందని పవన్ ప్రశంసించారు. రాజకీయ అవసరాల కంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం బడ్జెట్లో కనిపించింది. రైతులు, మహిళలు, మధ్య తరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమా న్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడం వల్ల సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకు తుంది. అదేవిధంగా 5లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్త లకు రూ.2కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆ వర్గాల్లోని మహిళల ఆర్థికస్వావలంబన సాధ్యమవుతుంది. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తుంది. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్య తరగతి వర్గాన్ని ఆర్థికం గా బలోపేతం చేస్తాయి. పీఎం ధన్ ధాన్య యోజన మూలంగా వెనకబడ్డ జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సా హం లభిస్తుంది. గిడ్డంగుల నిర్మాణం, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీ కరణ,రుణ సౌకర్యాలు కల్పన.. రైతులకు మేలుచేకూరుస్తాయి. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచ డం స్వాగతించదగ్గ అంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని మోదీ ఇస్తున్న అండ దండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగాయి. పోల వరం ప్రాజెక్టుకి సంబంధించి సవ రించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి అయిన ఆ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసే అవకాశం లభించింది. పోలవరం ప్రాజెక్ట్‌కి రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభ పరిణామం. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వి నియోగం చేసుకుంటుంది. విశాఖ ఉక్కు పరిశ్రమకి రూ.3295 కోట్లు కేటాయిం చడం ద్వారా ఆప్లాంట్ పరిరక్షణకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టం చేశారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడంద్వారా పోర్టు సామ ర్థ్యం పెరుగుతుంది. వాణిజ్య విస్తృతికి ఆస్కారం కలుగుతుంది. 2019-24 మధ్య రాష్ట్రం పాలనపరమైన, ఆర్థికపరమైన విధ్వం సాన్ని అనుభవించింది. ఆ విపత్కర పరి స్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరు ణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సా హాన్ని ఇస్తున్న ప్రధాని మోదీకి, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి పవన్ ధన్యవాదాలు తెలియచేశారు.

# అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత

## - మంత్రి జనార్ధన్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): కేంద్ర బడ్జెట్‌లో అన్నివర్గాలకు సమ ప్రాధాన్య త లభించిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రశంసించారు. రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి ప్రజలకు గొప్ప ఊరట అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ. 5 లక్షలకు పెంచడం ద్వారా కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యత అర్థమవుతోందన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు.. లక్ష్యంతో ప్రారంభించిన జల్ జీవన్ మిషన్ ను 2028 వరకు పొడిగించడం ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఎంతో ఉపయోగకరం. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న.. ప్రముఖ తెలుగు సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు మాటలు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించడం తెలుగు వారందరికీ గర్వకారణం. కేంద్ర బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంట్ గా రూ. 12,157 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.3,295 కోట్లు కేటాయింపులు చేయడం ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం. దేశాభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు కేటాయించడంపై ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు. ఏపీలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు.. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కు రూ.186 కోట్లు.. లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆపరేషన్ కు మద్దతుగా రూ.375 కోట్లు.. ఏపీ ఇరిగేషన్ లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు రెండో దశకు రూ.242.50 కోట్లు కేటా యింపులు చేయడం సంతోషకరం. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్రయం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశలో మరింత బలమైన అడుగులు వేస్తుందని మంత్రి జనార్ధన్ రెడ్డి ఉద్ఘాటించారు.

# కేంద్ర బడ్జెట్‌తో వ్యవసాయ రంగానికి మరింత ఉత్తేజం

## - రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు




అమరావతి(చైతన్యరథం): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రుజువయ్యిందని రాష్ట్ర వ్యవ సాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ కేవలం ఒక తరగతికో, వర్గానికో పరిమితం కాకుండా అభివృద్ధి,మరియు సంక్షేమంలో అన్ని వర్గాలను ముఖ్యంగా రైతులు, మహి ళలు, యువత, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి కేంద్రీకృతంగా నిలిచిందని ప్రశంసిం చారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 1,71,437కోట్ల రూపాయలను కేటాయించి రైతుల మన్ననలను పొందిం దన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం, పత్తి పంటలో నాణ్య మైన ఉత్పత్తి పెంచే దిశగా, మెరుగైన మార్కెటింగ్, గిట్టుబాటు ధరలు పొందే విధంగా కాటన్ మిషన్ ఏర్పాటు చేయ డం, అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల రూపకల్పనకు జాతీయ విత్తన మిషన్ ఏర్పాటు, మత్స్య సంపద అభివృద్ధికి మరింత చేయూత ఇవ్వటం ద్వారా రాష్ట్రంలోని ఆక్వా రైతులకు తోడ్పాటు, కొత్తగా అస్సాం లో యూరియా ప్లాంట్‌కు ఆమోదం ద్వారా యూరియా సరఫరా లో కొరతను తగ్గించే అవకాశం. మఖానా బోర్డు, ఇతర పరోక్ష గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం ద్వారా ప్రధాన మంత్రి మోదీ వికసిత భారత్ సాధన లక్ష్యానికి ఈ బడ్జెట్ దారులు వేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్ భేష్: మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. బడ్జెట్‌లో ఏపీకి అధిక నిధులు కేటాయించి నందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ ఉక్కుకు, పోలవరానికి బడ్జెట్ ఊపిరి పోసిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసేలా వ్యవసాయా నికి, పారిశ్రామిక రంగానికి ప్రాధాన్య మిచ్చారన్నారు. రెక్కలు విరిగిన పక్షిలా ఉన్న ఏపీకి బడ్జెట్‌లో అధిక కేటాయిం పులు చేయడం సంతోషించదగ్గ విష యమన్నారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా,యువతకు ఉపాధిఅవకాశాలు అందించేలా కేంద్ర బడ్జెట్ రూపొందించారని మంత్రి సవిత కొనియాడారు. క్యాన్సర్ రోగులకు ఊరట కలిగించేలా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతోపాటు ఆరు రకాల ఔషధాలపై పన్ను మిన హాయించడం అభినందనీయమన్నారు. ఏపీకి బడ్జెట్‌లో అధిక నిధులు కేటా యింపుపై సీఎం చంద్రబాబునాయుడు కృషి ఎంతో ఉందని మంత్రి సవిత ఆ ప్రకటనలో కొనియాడారు.

# వికసిత్ భారత్‌కు బాసటగా బడ్జెట్

## - మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. విజన్ -2047, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు భరోసాగా నిలుస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కేంద్ర బడ్జెట్లో ఏపీకి కేటాయింపులపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఇది పీపుల్స్ బడ్జెట్. సామాన్యులను ఆర్థికంగా ఎదిగేలా చేసే బడ్జెట్. ముఖ్యంగా రూ.12 లక్షల వరకు ట్యాక్స్ మినహాయింపు నిర్ణయం ఉద్యోగులకు వరం. వ్యవసాయ, గ్రీన్ ఎనర్జీ విషయంలో బడ్జెట్ కేటా యింపులు ఆయా రంగాలకు తోడ్పాటుగా నిలుస్తాయి. దేశాన్ని ప్రపంచానికి మార్గదర్శిగా చూపించే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాలకు అను గుణంగా బడ్జెట్ ఉంది. ఏపీకి తలమానికంగా నిలిచే పోలవరం, రాజధాని అమరావతి, విశాఖ స్టీల్‌కు చేసిన బడ్జెట్ కేటాయింపుల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విషయంలో ఈ బడ్జెట్ ఎంతో కీలకంగా నిలుస్తుంది. పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుతో పోలవరం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరందించాలనే సీఎం చంద్రబాబు లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. బడ్జెట్ కేటాయింపుల్లో ఏపీకి అధిక ప్రాధాన్యం కల్పించినందుకు ప్రధాని మోదీకి, ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# నేషనల్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్

## ఏపీ క్రీడాకారిణి పల్లవికి శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు



అమరావతి (చైతన్యరథం): ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయస్థాయి క్రీడాపోటీల్లో వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించిన ఏపీ క్రీడాకారిణి ఎస్ పల్లవికి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందనలు తెలియజేశారు. వెయిట్ లిఫ్టింగ్ 71కేజీల మహిళా విభాగంలో విజయనగరానికి చెందిన ఎస్.పల్లవి గోల్డ్ మెడల్ సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారిణి పల్లవికి ఫోన్ ద్వారా రవినాయుడు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. పల్లవి విజయం రాష్ట్రంలోని క్రీడాకారిణులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా ఆర్పీ ఠాకూర్

ఏపీ ప్రభుత్వ సలహాదారుడిగా మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా ఠాకూర్ పనిచేస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చైతన్యరథం

# ప్రతిష్టాత్మకంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- ఆయా శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- రద్దీకి అనుగుణంగా పక్కాగా ఏర్పాట్లు చేయాలి
- మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనం ఆదేశం
- శ్రీకాళహస్తిలో ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- క్యూలైన్లలో లడ్డూ ప్రసాదం, నీరు, పాలు, బిస్కెట్లు
- మహిళా భక్తులకు రవిక, పసుపుకుంకుమ, గాజులు
- 27న స్థానికులకు ఉచిత దర్శన భాగ్యానికి నిర్ణయం




శ్రీకాళహస్తి(చైతన్యరథం): ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఆలయాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తిరుపతి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ కార్యాలయం సమావేశ మందిరంలో శ్రీకాళహస్తి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధ న్‌రాజు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పలు శాఖల అధిపతుల తో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. సామాన్య భక్తులకు మంచిగా దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శివరాత్రికి వారం ముందు, వారం తర్వాత కూడా భక్తుల రద్దీ ఉంటుందని తదనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అధికంగా భక్తులు రానున్న నేపథ్యంలో పక్కాగా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పా రు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, వీఐపీల దర్శనాలకు టైం స్లాట్ ఏర్పాటుకు సమీక్షించాలని ఎమ్మెల్యే సూచనలు ఆహ్వానిం చదగినవని అన్నారు. భక్తులతో సిబ్బంది, ఆలయ అధికారులు దురుసుగా ప్రవర్తించ రాదని సూచించారు. బైపాస్ రోడ్‌కు సంబంధించి పెండింగ్ భూసేకరణ సత్వరమే చేపట్టాలని కలెక్టర్‌కు, ఆర్డీవోకు సూచించారు. ఫెస్టివల్ పొలిటికల్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు సూచించారు.

ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి ఉచితంగా మినీ వాహనాల ఏర్పాట్లు, దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు. బైపాస్ రోడ్డుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ అంశం పరిష్కా రం దిశగా దేవాదాయశాఖ నుంచి నిధులు మంజూ రు చేస్తామని తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధిలో భాగంగా దేవాలయ ప్రాంగణానికి ఆనుకుని ఉన్న భవనానికి నష్ట పరిహారం చెల్లించడానికి నిధులు కేటాయిస్తామని, సంబంధిత విస్తరణ పనులను చేపట్టాలని కలె క్టర్‌కు సూచించారు. 13 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూలైన్‌లో భక్తులకు లడ్డు ప్రసాదం. వాటర్ బాటిల్, పసిపిల్లలు ఉన్న మహిళలకు పాలు, బిస్కెట్లు అందించ నున్నట్లు తెలిపారు. మహా శివరాత్రి పర్వదిన సమయాలలో 24, 25, 26 మూడురోజు లలో జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రతిఒక్క భక్తురాలికి రవిక, పసుపు కుంకుమ, గాజులు అందిస్తామని తెలిపారు. డ్రోన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. సుమారు 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 14 ఏళ్ల లోపు పిల్లలకు జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్ బ్యాండ్ ఏర్పాటు చేసి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 27న శ్రీకాళహస్తి స్థానికులకు టికెట్ లేకుండా ఉచిత దర్శనానికి అవకాశం కల్పిస్తు న్నామని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమ ర్పించడానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీఐపీలకు ప్రత్యేక టైమ్ స్లాట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఏర్పాట్లకు అదనంగా అవసరమయ్యే నిధులను అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి స్థానికులకు ఉచిత దర్శన భాగ్యం, క్యూలైన్‌లో లడ్డు ప్రసాదాలు, రహదారి మరమ్మతులకు స్పందిం చిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. నైట్ విజన్ డ్రోన్ కెమెరాలు వినియోగం ద్వారా పర్యవేక్షణకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు గిరి ప్రదక్షిణ ప్రాంతం రహదారి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. గుడిమల్లం ఆలయం వద్ద కూడా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మహాశివరాత్రి సమయంలో గ్రామాల్లో కొన్ని ప్రాంతాల్లో బాల్య వివాహాలు నివారించ డానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 8 నుంచి 10 లక్షల భక్తులు వచ్చే అవకాశం ఉందని..పర్యాటక శాఖతో సమన్వయం చేసి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దర్శనం టోకెన్లు క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని, అదనపు బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ తగినంత బందో బస్తు ఏర్పాటు చేపడతామని వివరించారు. డ్రోన్ పర్యవేక్షణ, కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. సమావేశానికి ముందు ఆలయానికి చేరుకున్న మంత్రులకు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం వారికి దత్తాత్రేయ స్వామి వద్ద వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా ఆలయ ఈవో బాపిరెడ్డి శేష వస్త్రంతో సత్కరించా రు. ఉచిత అన్నదాన శాలలో భక్తులకు అన్నం వడ్డించిన మంత్రులు ఆహారం, ఇతర ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, మండల ప్రత్యే కాధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

- గత ప్రభుత్వం అన్యాయంగా నిలిపేసింది
- గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి
- కేంద్ర సహాయమంత్రి పెమ్మసానికి వినతి



మంగళవారం(చైతన్యరథం): ఉపాధి హామీ కింద 2014-19 మధ్య కాలంలో గుత్తేదారులు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను గత వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా నిలిపివేయడంతో నష్టపోయారని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం చేసిన పనులను వైసీపీ ప్రభుత్వం అడ్డ గోలుగా రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కక్ష పూరితంగా గుత్తేదారులను గత ఐదేళ్లలో వైసీపీ నేతలు వేధించడం వల్ల దాదాపు 55 మంది చనిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ బాధ్యత తీసుకుని క్యాబినెట్‌లో తీర్మానం చేసి రూ.330 కోట్లు విడుదల చేయ డానికి మార్గం సుగమనం చేశారు. ఆ నిధులను విడుదల చేయడానికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖవారు అప్లోడ్ చేయగా అందులో రూ.222 కోట్లకు సంబంధించిన పనులను క్లోజ్ చేసినట్లుగా గుర్తించారు. గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా కేంద్రానికి సర్టిఫికెట్ ఇవ్వడంవల్ల బిల్లులు చేయ డానికి అవరోధంగా మారిందని గురుమూర్తి తెలిపారు. దీనికి సంబంధించి ఆ శాఖ కమిష నర్ కార్యాలయం వారు కేంద్ర ప్రభుత్వానికి క్లోజ్ చేసిన పనులను ఓపెన్ చేయాలని లేఖ కూడా రాశారని వివరించారు. అదే విషయాన్ని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి తిరిగి బిల్లులు చెల్లించటానికి అనువుగా సైట్ ఓపెన్ చేయించి గత ప్రభుత్వం నిలిపేసిన పెండింగ్ బిల్లులను చెల్లించి ఆదుకోవాలని మాజీ ఉపాధి హామీ మండలి సభ్యురాలు మొవ్వ లక్ష్మీ సుభాషిణితో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి గత ప్రభుత్వంలో నష్టపోయిన కాంట్రాక్టర్లను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఏబీవీ



అమరావతి (చైతన్యరథం): ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొ రేషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగ నున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం రెండు సార్లు ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. మొదటి దఫా 2020 ఫిబ్రవరి నుంచి 2022 ఫిబ్రవరి 7 వరకు.. రెండోసారి 2022 జూన్ 28 నుంచి 2024 మే 30 వరకు సస్పెన్షన్ విధించింది. ఆ కాలాన్ని విధులు నిర్వహించినట్లుగా క్రమబద్ధీకరిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్ కాలంలో ఏబీవీకి ఇవ్వాల్సిన మొత్తం వేతనం, అలవెన్సులు చెల్లించాలని స్పష్టం చేసింది. సస్పెన్షన్ వేటు పడక పోతే ఎంతమొత్తం ఇవ్వాలో ఆ మేరకు చెల్లించాలని ఆదేశించింది. ఏబీవీపై నమోదు చేసిన అభియోగాలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే.

## ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా



గిద్దలూరు(చైతన్యరథం): ఇచ్చిన మాట ప్రకారం అధికారం లోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే అని రాష్ట్ర సాంఘికశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజక వర్గంలో పర్యటించిన మంత్రి డోలా, స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మొదటగా బెస్తవారిపేట మండలం, చిన్నఓబినేనిపల్లె గ్రామంలోని లబ్దిదారులకు ఇంట వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఉన్న రూ.3వేల పెన్షన్ రూ.4వేలకు, దివ్యాంగు లకు పెన్షన్ రూ.15 వేలు చేశామన్నారు. ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ జిల్లా నాయకులు జేవీ నారాయణ,జిల్లా డీఆర్‌డీఏ పీడీ తెళ్ళ రవికుమార్, స్థానిక సర్పంచ్ బోయిళ్ళ శ్రీనిశ్వరరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు సొరెడ్డి మోహన్ రెడ్డి, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# పెన్షన్లతో పేదలకు భరోసా

## మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనం - ఊరందూరులో లబ్ధిదారులకు పంపిణీ



శ్రీకాళహస్తి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన దిశగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటి దగ్గరే అందజేస్తుండటంతో లబ్ధి దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజి స్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామ పంచాయతీ దళితవాడలో లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీలో వారు పాల్గొన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ మంత్రుల వెంట ఉన్నారు. దళితవాడలో లబ్ధిదారులు పి.సుబ్బమ్మ, జి.లక్ష్మమ్మ, బి.లచ్చమ్మ, టి.పోలయ్య, కె.గోపాల్ ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందచేశారు. లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్లను సచివాల యం సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను పంపిణీ చేస్తున్నా రని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అని వివరించారు. పెన్షన్లు తమ జీవనానికి ఆసరాగా ఉపయోగపడుతున్నాయని చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రులు మాట్లా డుతూ చంద్రబాబు ప్రజల మేలు కోరి సమస్యలను అర్థం చేసుకుని దేశంలో ఎక్కడా లేనంతగా పెన్షన్లను పెంచి అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, ఎంపీడీవో రఫీ, సచివాలయం సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడాకేంద్రంగా కర్నూలు




- కర్నూలు స్టేడియంను ఆభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దుతాం
- ఎంపీ నాగరాజు, శాప్ చైర్మన్ రవినాయుడు ఉద్ఘాటన
- డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని సందర్శించిన ఎంపీ, శాప్ చైర్మన్
- డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ చైర్మన్ అసంతృప్తి
- డీఎస్డీఓ పనితీరుపై ఆగ్రహం, పనితీరు మార్చుకోవాలని హెచ్చరిక

కర్నూలు (చైతన్యరథం): వెనుకబడిన కర్నూలు జిల్లాలో మెరుగైన క్రీడావసతులు ఏర్పాటు చేయడం తోపాటు, జిల్లాను క్రీడాకేంద్రంగా తీర్చిదిద్దుతామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు పార్లమెంటు సభ్యుడు నాగరాజుతో కలిసి కర్నూలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) స్టేడియం ను శాప్‌చైర్మన్ రవినాయుడు శనివారం సందర్శిం చారు. తొలుత డీఎస్ఏ ముఖద్వారం వద్ద ఉన్న హాకీ క్రీడాకారుడు పద్మశ్రీ ధ్యాన్‌చంద్ విగ్రహానికి వారిరు వురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్ఏలోని అవుట్‌డోర్ స్టేడియంతో పాటు జిమ్నాస్టిక్స్ ట్రైనింగ్ ఇండోర్ హాలును సంయుక్తంగా పరిశీలించారు. డీఎస్ఏలో విధుల నిర్వ హణ, అభివృద్ధి పనుల పురోగతి,పారిశుద్ధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై అధికారులతో శాప్ చైర్మన్ ఆరా తీశారు. అస్తవ్యస్థంగా ఉన్న డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇండోర్ స్టేడియంలో టాయిలెట్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉంద ని, పారిశుద్ధ్య నిర్వహణ పడకేసిందని అసహనం వ్యక్తం చేశారు. అలసత్వంగా వ్యవహరిస్తున్న కర్నూలు డీఎస్డీవో బి భూపతిరావు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే శాఖాపరమైన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా నిర్వ హించిన విలేకర్ల సమావేశంలో తొలుత ఎంపీ బస్తి పాటి నాగరాజు మాట్లాడారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో క్రీడారంగం నిర్వీర్యమైందన్నారు. క్రీడలను పట్టించుకోకపోవ డంతో ఈ ఐదేళ్లలో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వెనుకబడిన కర్నూలు జిల్లాలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కర్నూలు డీఎస్ఏ ఆధ్వర్యంలోని స్టేడియాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్టేడియం అభివృ ద్ధికి శాప్ సహకరించాలని, కర్నూలులో క్రీడాభివృద్ధికి ఎంపీగా తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి తీసుకురావాల్సిన క్రీడానిధులను సమకూర్చేందుకు ప్రయత్నిస్తానన్నారు. సమర్థవంతమైన వ్యక్తికి శాప్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం ఏపీ క్రీడాకారులకు వరమని, ఎవరూ పట్టించుకోని కర్నూలు స్టేడియంపై దృష్టిపెట్టడం శాప్ చైర్మన్ రవినాయుడికి క్రీడల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

### కర్నూలు స్టేడియం అభివృద్ధి: రవినాయుడు

కర్నూలులో అత్యుత్తమ క్రీడావసతులను ఏర్పాటు చేసి కర్నూలు స్టేడియాన్ని అభివృద్ధికి మోడల్‌గా తీర్చి దిద్దుతామని శాప్ చైర్మన్ రవినాయుడు వ్యాఖ్యానిం చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ క్రీడాపోటీలు జరిగినా అక్కడ ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి క్రీడాకారులు ఉంటారన్నారు. కానీ క్రీడలకు పేరుగాంచిన కర్నూలు లో క్రీడాకారులకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కర్నూలులో క్రీడల అభి వృద్ధిపై మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, వారిరువురి సహకారంతో కర్నూ లు స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామని శాప్‌చైర్మన్ హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లాలో స్టేడియంల నిర్మాణాలకు జోహారపురం, వాటర్‌ఫాల్స్ వద్ద రెండు స్థలాలను గుర్తించామని, వాటికి సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి త్వరలోనే ఎంపీ, మంత్రుల సాయంతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ అత్యుత్తమ క్రీడావసతులతో కేవీకేలు, మల్టీపర్పస్ స్టేడియాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్నిరాజకీయక్రీడగా మార్చిందని, ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.119 కోట్లను వైసీపీ నాయకులు కొల్లగొట్టారన్నారు.

క్రీడాకారుల భవిష్యత్తే ప్రభుత్వానికి ముఖ్యమని, కర్నూలు క్రీడాకారులకు మెరుగైన క్రీడాసదుపాయాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కర్నూలు డీఎస్ఏ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడమే వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ లక్ష్యమని దుయ్యబట్టారు. దమ్ముంటే ఫీజు రీయింబర్స్‌మెంటుపై జగన్ ఇంటి ఎదుట ధర్నా చేయాలని విమర్శించారు. విద్యార్థుల గొంతుకోసింది జగన్‌రెడ్డి కాదా, చివరి 4 విడతలు బకాయిలు పెట్టింది జగన్‌కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి ముందు పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు శాప్ చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. అలాగే పలువురు క్రీడాకారుల నుంచి శాప్ చైర్మన్ వినతులు స్వీకరించారు.

## క్రీడల అభివృద్ధికి సహకరించాలి

- మాజీ ఎంపీ టీజీ వెంకటేష్‌కి శాప్ చైర్మన్ వినతి



రాయలసీమ అభివృద్ధిలో ప్రధానభూమిక పోషించిన విధంగానే ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి సహకరించాలని ప్రముఖ వ్యాపారవేత్త, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్‌ను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు విచ్చేసిన రవినాయుడు.. వెంకటేష్‌ను కర్నూలులోని ఆయన నివాసంలో శనివారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరు వురు ఏపీలో క్రీడలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. తొలుత కర్నూలు జిల్లాలో క్రీడల అభి వృద్ధి చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రతి పాదనలు టీజీ వెంకటేష్‌కు వివరిస్తూ రవినాయుడు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఏదో ఒక క్రీడను దత్తత తీసుకుని ఆ క్రీడలో రాణిస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించాలని వెంకటేష్‌ను కోరారు. అలాగే సీఎం చంద్రబాబునాయుడు ఆదే శాలకు అనుగుణంగా క్రీడల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సమకూర్చేందుకు సహకరించాలని, గతంలో సొంత నిధులను వెచ్చించి క్రీడాపోటీలు నిర్వహించిన విధంగానే ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడల అభివృద్ధికి సాయపడా లని విన్నవించారు. గతంలో క్రీడాకారులను ప్రోత్సహించటంలో వెంకటేష్ ముందువరుసలో ఉన్నారని గుర్తు చేశారు. క్రీడల ప్రోత్సాహానికి మీలాంటి వారి అవసరం ఉందని ఆకాంక్షించారు. మీరు ముందుకొస్తే క్రీడలకు పూర్వవైభవం చేకూరుతుందని రవినాయుడు కోరా రు. దీనిపై వెంకటేష్ సానుకూలంగా స్పందించి క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న ప్రభుత్వానికి, స్పోర్ట్స్ అథారిటీకి సహకరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## విదేశీ అతిథుల థింసా డ్యాన్స్... ధూమ్ ధామ్‌గా అరకు చలి ఉత్సవాలు



అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో జరుగుతున్న చలి ఉత్సవాన్ని అతిథిలకు తెలియజెప్పే విధంగా విశాఖపట్నం స్టార్ హెూటళ్ల వద్ద కళాకారులు ప్రదర్శనలు చ్ఛేస్తున్నారు. అల్లూరి జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు కళాకారులను విశాఖలోని హెూటళ్ల వద్ద అతిథులను పలకరించేందుకు అనుమతించారు. దేశ విదేశాల నుంచి వచ్చే అతిథులకు, స్థానికంగా వచ్చే అతిథులను వీరు గిరిజన సంప్రదాయ రీతిలో ఆహ్వానం పలుకుతున్నారు. థింసా నృత్యం వారికి పరిచయం చేసి, వారు కూడా ఈ నృత్యంలో భాగంగా పాదం కలిపేట్టుగా కళాకారులు ఉత్సాహపరుస్తున్నారు. విభిన్న గిరిజన సంస్కృతులు : ఆంధ్ర ఊటీ అరకులోయలో చలి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న అరకు ఉత్సవాలు ఫిబ్రవర్ 2వ తేదీ ఆదివారంతో ముగియనున్నాయి. పర్యాటకులు, స్థానికులు కేరింతల కొడుతూ ఉత్సవాలను ఆస్వాదిస్తున్నారు. ఉత్సవాల నిర్వహణకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌తో పాటు అధికారులు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

ఏడు రాష్ట్రాలకు చెందిన విభిన్న గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఉత్సవాలకు వచ్చిన ఆహుతులను అలరిస్తున్నాయి.

అరకులో అట్టహాసంగా నిర్వహిస్తున్న చలి ఉత్సవాల్లో పర్యాటకులు సందడి చేస్తున్నారు. ఈ ఉత్సవాల కోసం అనేక ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో తరలివస్తున్న పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. హెలికాప్టర్ రైడింగ్, ఫైర్ బెలూన్, ఫ్లవర్ షో తో పాటు గిరిజన నృత్య కళా ప్రదర్శనలు పర్యాటకులను అలరిస్తున్నాయి. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను కళాకృతుల రూపంలో కళ్లకు కట్టే ట్రైబల్ మ్యూజియం సందర్శనకు పర్యాటకులు క్యూ కడుతున్నారు.

ఆకట్టుకున్న గిరిజనులు కళలు : అరకు చలి ఉత్సవాల సందర్భంగా స్థానిక గిరిజనులు తయారుచేసిన కళాకృతులు, ఆహార ఉత్పత్తులు, గృహాలంకరణ వస్తువులు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ల ద్వారా వీటిని ప్రదర్శిస్తున్నారు. గిరిజనుల స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు చలి ఉత్సవాలు దోహదపడతాయని అధికారులు చెబుతున్నారు. అరకు చలి ఉత్సవాల్లో భాగంగా బొర్రా గుహల నుంచి అరకు లోయ వరకు సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీటిలో 7 రాష్ట్రాలకు చెందిన గిరిజన కళాకారులు పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థిని గెలిపించండి : సంధ్యారాణి



పార్వతీపురం (చైతన్యరథం) : రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మద్దతిచ్చిన అభ్యర్థిని అఖండ విజయం సాధించే దిశగా మనందరం కృషి చేయాలంటూ కార్యకర్తలనుద్దేశించి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథులను నియమించడం, ప్రతీనెల 5 లేదా 6వ తేదీల్లో గ్రామ/ వార్డ్ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి మూడు నెలల ఒకసారి నియోజకవర్గం, జిల్లాస్థాయిలో సమావేశా ఏర్పాటు చేయాలి. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి. అభివృద్ధి పనులు అడ్డుకొని, కొంతమంది వైసీపీ సర్పంచులు కోర్టు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలకు వివరించాలి. వాళ్ళ చేస్తున్న దురాగతాలు ప్రజల ముందుకు తీసుకెళ్లి నిలదీయాలని ప్రతీ నాయకుడు, కార్యకర్తలకు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ తాగునీటి పైపులైన్‌కు గండి

పెందుర్తి (చైతన్యరథం): విశాఖ నగరం పరిసర ప్రాంతాలకు తాగునీటి సరఫరా చేసే తాటిపూడి పైపులైను శనివారం ఉదయం పెందుర్తిలో పగిలిపోయింది. దీంతో పెద్దఎత్తున మంచినీరు వరదలా రహదారిలో ప్రవహించింది. జీవీఎంసీ కమిషనర్ హేమావతి, తాగునీటి సరఫరా అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకొని నీటి సరఫరాను నిలిపివేశారు. అయినప్పటికీ సుమారు రెండు గంటలకు పైగా గొట్టాల నుంచి నీరు బయటకు ఉబికి వచ్చింది. పైపులైను లీకేజీ మరమ్మతుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ఆదివారం నీటి సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది.



## గంజాయి సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



కోటబొమ్మాళి (చైతన్యరథం): జర్జంగి సమీపంలోని సాయి శాన్విక దాబాలో శుక్రవారం గంజాయి సేవిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి ఐదు కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. కేరళ నుంచి ఒడిశా వెళ్లే ఒక ప్రైవేటు బస్సు ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఇక్కడి దాబా వద్ద ఆగి సిబ్బంది, ప్రయాణికులు భోజనాలు చేస్తుంటారు. దాబా యజమాని సారవకోట మండలం జగన్నాథపురానికి చెందిన కొల్లి బాలరాజుతో పాటు సమీపంలో ఉన్న ఒక గ్రానెట్ పరిశ్రమలో పనిచేస్తున్న రాజస్థాన్‌కు చెందిన మోహన్‌లాల్ జంగిడ్, ఒడిశాకు చెందిన బిరేస్వర్ బిస్వస్ గంజాయికి అలవాటుపడ్డారు. అయితే ఈ ప్రైవేటు బస్సులో పనిచేస్తున్న కేరళకు చెందిన శ్రీజిత్ విజయన్ దాబా యజమాని బాలరాజు అనుమతితో గంజాయి సేవిస్తుండగా.. మాకు కూడా అలవాటు ఉందని, గంజాయి ఇవ్వాలని కోరడంతో సదరు వ్యక్తి ఒడిశా నుంచి గంజాయిని తీసుకువచ్చి దాబా యజమానికి ఇస్తుండేవాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం కూడా గంజాయిని తీసుకువచ్చి వారు సేవిస్తుండగా అందిన సమాచారం మేరకు ఎస్ఐ వి.సత్య నారాయణ సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ చేయగా నిందితులు పోలీసులను చూసి పారిపోయారు. అయితే జర్జంగి సమీపంలో ఫ్లైఓవర్ వద్ద నలుగురిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచామని సీఐ తెలిపారు.

## అరకు లోయలో హెలికాప్టర్ సేవలు

అరకు (చైతన్యరథం): అరకు లోయను పర్యాటకులు సందర్శించేందుకు హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోచిస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ అన్నారు. అరకులోయలో అరకు చలి ఉత్సవ్ సాంస్కృతిక కార్యక్రమాలను శుక్రవారం సాయంత్రం వర్చువల్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నం నుంచి అరకులోయకు చేరుకోవాలంటే రెండున్నర గంటలుపాటు ప్రయాణించాల్సి వస్తుందని, దీనివల్ల పర్యాటకులు అసౌకర్యంగా భావిస్తున్నట్టు సీఎం దృష్టికి వెళ్లిందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం నుంచి అరకులోయకు హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి తీసుకు వస్తే పది నిమిషాల్లో చేరుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి పర్యాటకుల సౌకర్యార్థం హెలీటూరిజంను అమల్లోకి తెచ్చే యోచనలో ఉన్నారన్నారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో సుందర సందర్శిత ప్రాంతాలున్నాయని, జిల్లాను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీటిలో బొర్రాగుహలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. అరకులోయతోపాటు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలన్నింటిని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ అన్నారు.



## రథసప్తమి వేడుకలకు పటిష్ట చర్యలు : అదనపు ఎస్పీ

శ్రీకాకుళం (చైతన్యరథం): అరసవల్లిలో రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ కె.వి.రమణ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... రథసప్తమి సందర్భంగా ఈ నెల 2, 3, 4 తేదీల్లో జరిగే వేడుకలకు 2,300 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజులు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయని చెప్పారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఈ విషయాన్ని గమనించి పోలీసులతో సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ నిర్దే శించిన ప్రదేశాల్లో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని చెప్పారు. భక్తులకు స్వామివారి దర్శనానికి రూ.300, రూ.500, డోనర్ పాసులు (క్షీరాభిషేకం) ఉన్నవారు తమకు కేటాయించిన సమయంలోనే దర్శనం చేసుకోవాలని సూచించారు. అనంతరం రథసప్తమి వేడుకలకు సంబంధించి ప్రవేశ, బయటకు వచ్చే మార్గాలు, వాహనాల పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు, క్యూలైన్లు తదితర అంశాలు తెలియజేసే పోస్టర్లను అదనపు ఎస్పీ కె.వి.రమణ, డీఎస్పీ వివేకానంద, ఎస్బీ సీఐ ఇమాన్యుయల్ రాజు, టౌన్ సీఐ పి.పైడపునాయుడు, ట్రాఫిక్ సీఐ నాగరాజుతో కలిసి ఆవిష్కరించారు.



## ఆర్అండ్‌బి రోడ్డు పనులు పరిశీలించిన జ్యోతుల నవీన్



కిర్లంపూడి (చైతన్యరథం): కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామం నుండి జగ్గంపేట మండలం రామవరం గ్రామం వద్ద ఉన్న నేషనల్ హైవేని కలుపుతూ 11 కిలోమీటర్లు 29 కోట్ల రూపాయలతో డబల్‌రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు దృఢంగా వెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తామరాడ వద్ద పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జెడ్పీటీసీ తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరం రెడ్డి కాశీబాబు, చదరం చంటిబాబు, అనుకూల శ్రీకాంత్, జ్యోతుల రాంబాబు, కాళ్ల వెంకటేష్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్నబాబు, గంధం ఈశ్వరరావు, గోడే దొరబాబు, గొల్లపల్లి సూరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖరంని గెలిపించండి : వర్మ



పిఠాపురం (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే వర్మ గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో శనివారం నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. కూటమి ప్రభుత్వం నియమించిన పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ఓటువేసి ఆయన గెలుపుకుకృషి చేయాలని కోరారు. పట్టభద్రులు అందరూ కూడా రాజశేఖరంకి పూర్తిగా అండగా ఉంటామని చెప్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్లు, నాయకులు, పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్‌ను కలిసి మొదటి ఓటు కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖరంకి వేయాలని అభ్యర్థించాలన్నారు. కూటమి నాయకులు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలో సుమారుగా 7 వేల మంది పట్టభద్రులు ఉన్నారని, జిల్లాలోనే అత్యధిక మెజారిటీ పిఠాపురం నుంచి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉలవకాయల దేవేంద్రుడు, మడికి ప్రసాద్, మల్లిపూడి వీరబాబు, ఒరుగంటి వీరబాబు, నాగేంద్ర, ఆనంద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాటి ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



ఢిల్లీ (చైతన్యరథం): 2014-19 మధ్య కాలంలో గ్రామీణ ఉపాధి హామీపథకం క్రింద గుత్తేదారులు చేసిన పలు రకాల పనులకు సంబంధించిన బిల్లులను గత వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా నిలిపేసిందని, అలాగే గుత్తేదారులు చేసిన పనులను కూడా రద్దు చేయడంతో పలువురు గుత్తేదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారని గత ప్రభుత్వం నిలిపేసిన పెండింగ్ బిల్లులను చెల్లించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, మొవ్వ లక్ష్మీ సుభాషిణి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరారు. ప్రజా సంక్షేమం కోసం చేసిన పనులను వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా రద్దు చేయడం దుర్మార్గమని, కక్షపూరితంగా గుత్తేదారులను గత ఐదేళ్లలో వైసీపీ నేతలు వేధించారని తెలిపారు. వైసీపీ నిర్వాకం వల్ల దాదాపు 55మంది ఉపాధి హామీ పనులు చేసిన వారు చనిపోయారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ గ్రామీణ ఉపాధి హామీ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఈ విషయం పట్ల బాధ్యత తీసుకొని క్యాబినెట్లో తీర్మానం చేసి రూ.330 కోట్లు విడుదలకు మార్గం సుగమం చేశారని, ఆ నిధులను విడుదల చేయడానికి పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ వారు అప్లోడ్ చేయగా అందులో 222 కోట్ల రూపాయలు సంబంధించిన పనులను క్లోజ్ చేసి నట్లుగా గుర్తించారు. గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా కేంద్రానికి సర్టిఫికెట్ ఇవ్వటం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వంలో నష్టపోయిన కాంట్రాక్టర్లను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారని గురుమూర్తి తెలిపారు.

## పేరాబత్తుల రాజశేఖరం విజయానికై కృషి చేయాలి : కె.ఎస్ జవహర్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాబోయే ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికై రాజమహేంద్రవరం పార్లమెంట్ అనపర్తి నియోజకవర్గంలో అవగాహన సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు కె.ఎస్ జవహర్ పాల్గొన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాలి



గోపాలపురం (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ చినరాముడు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎ.అజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ఎన్నికల నియమావళిపై అనుసరించాల్సిన విధివిధానాలను వీఆర్వోలకు వివరించారు. అనంతరం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు పరిశీలించి అంగన్‌ఫుడ్ ప్రైవేటు లిమిటెడ్ విస్తరణకు యాజమాన్యం ఫోరం-బీ దరఖాస్తును పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత, వీఆర్వో మురళీ తదితరులున్నారు.

## గిరిజన విద్యార్థినులు ఉన్న విద్యావంతులై ఉత్తమ భవితను సాధించాలి

బుట్టాయగూడెం (చైతన్యరథం): గిరిజన విద్యార్థినులు ఉన్నత విద్యావంతులై ఉత్తమ భవితను సాధించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ కోరారు. బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. 9, 10 తరగతుల విద్యార్థినులతో మమేకమై విద్యా ప్రమాణ స్థాయిని పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పాఠ్యాంశాలు బాగా చదువుతున్నారని అభినందించారు. అదే కృషితో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలో తాను గుర్తించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇన్చార్జి డీడీ పీవీఎస్ నాయుడు, సర్పంచి మడకం రామలక్ష్మి, డీవైఈవో రామ్మోహన్‌రావు, ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పొరుగు సేవల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనకు వినతి పత్రం అందజేశారు.

## సౌత్ జోన్ పోటీలకు జేఎన్‌టీయూకే హ్యాండ్ బాల్ జట్లు ఎంపిక




కాకినాడ (చైతన్యరథం): సౌత్ జోన్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళ నాడు, పుదుచ్చేరి, కర్ణాటక, కేరళ) హ్యాండ్ పోటీలకు జేఎన్‌టీయూకే బాలుర, బాలికల జట్లను ఎంపిక చేశారు. వేగవరంలోని హేలాపురి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో రెండు రోజులుగా జేఎన్‌టీయూకే ఆధ్వర్యంలో జరుగు తున్న ఎంపిక పోటీలు గత శుక్రవారంతో ముగిశాయి. ఆరు జిల్లాల అంతర కళాశాలల జట్లు పాల్గొన్న పోటీలు హోరాహోరీగా సాగాయి. బాలికల విభాగంలో ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజీ, రామ చంద్ర ఇంజనీరింగ్ కాలేజీ, జేఎన్‌టీయూ, హేలాపూరి కాలేజీల నుంచి ప్రతిభ కనబరిచిన 16 క్రీడాకారులు బాలుర జట్టుకు ఎంపికయ్యారు. బాలికల జట్టుకు 16 మంది ఎంపికైనట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.లావణ్య, ఏవో కరుణానిధి తెలిపారు. బాలికల జట్టు జేఎన్‌టీయూకే తరుపున ఫిబ్రవరి 19న తమిళనాడు రాష్ట్రం సేలంలోని పెరియార్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ హ్యాండ్ బాల్ పోటీలో పాల్గొంటారు. బాలుర విభాగంలో ఫిబ్రవరి 22 నుంచి పెరియార్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ జట్టుగా పాల్గొంటారని ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు. కాగా ఎంపిక పోటీలో బాలుర విభాగం విజేతలుగా ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజీ, రన్నర్స్‌గా హేలాపురి కాలేజీ జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజీ జట్టు విజేత కాగా సీఆర్ రెడ్డి కాలేజీ జట్టు రన్నర్స్‌గా నిలిచారు.

## కురుపాంలో ఏనుగుల బీభత్సం... చేతికందిన పంటలు ధ్వంసం



కురుపాం (చైతన్యరథం): ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఏనుగులు ధ్వంసం చేసిన పార్వతీపురం మన్యం జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కురుపాం మండలంలోని సీతంపేట, గోత్లవలస గ్రామాల్లోని పంట పొలాల్లో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. ఎంతో కష్టపడి రైతులు పండిస్తున్న పుచ్చ తోటను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. దీంతో చేతికి వచ్చిన పంటను ఏనుగులు నాశనం చేయడంతో నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు. ఇలా ఏడాదికి మూడు, నాలుగు సార్లు ఏనుగులు పంటలను ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. అప్పులు తెచ్చి మరీ పెట్టుబడులు పెట్టిన పంటలు కళ్లముందే నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అధికారులు ఏనుగులు తరలిస్తే తప్ప ఈ ప్రాంతంలో వ్యవసాయం చేసే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

# విద్యార్థులను సైతం మోసం చేసిన చరిత్ర జగన్‌ది : గద్దె రామ్మోహన్



విజయవాడ (చైతన్యరథం): జగన్‌రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకంలో భాగంగా నిధులు విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారని తూర్పు నియోజవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ హయంలో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేశామని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకుండా ఇప్పుడు వైసీపీ నాయకులు నిధులు విడుదల చేయాలంటూ ఆందోళనలు చేయడం సిగ్గుచేటన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ పరిధిలోని బ్రహ్మానందరెడ్డి నగర్‌లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. బ్రహ్మానందరెడ్డి నగర్‌లోని ఒకటి మరియు రెండు వీధులలో సైడు కాలువలు లేకపోవడం వల్ల వర్షం నీరు ఇంటి ముందు నిలుస్తున్నాయని, అంతేకాకుండా అక్కడ ఉన్న భూగర్భ డ్రైనేజ్ మ్యాన్‌హోల్ కుంగిపోవడం వల్ల అటుగా ప్రయాణించే వాహనదారులు పడిపోతున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో 31వ వార్డు శాంతినగర్, విష్ణుప్రియనగర్‌లో స్థానిక టీడీపీ నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు సీసీ రోడ్లు, డ్రైన్లు, కరెంటు లో వోల్టేజ్ సమస్య, పెన్షన్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య స్థానిక సమస్యలు తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాద్, కానూరి కిషోర్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, గింజుపల్లి వెంకట్రావు, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, నకిరకంటి వెంకట్, సూర్యదేవర రాంప్రసాద్,మాలెంపాటి సురేష్, గుత్తా సురేష్,కళ్యాణం సూర్యప్రకాష్, కనపర్తి సత్యనారాయణ ప్రసాద్, రావూరి శ్రీను, గద్దె నాని, కసుకుర్తి రాజేష్, గింజుపల్లి కృష్ణ, దువ్వల రామకృష్ణ, వేదులాపురి సైదా, పూసల పుల్లారావు, జెట్టి సైదులు, మల్లెల వేణుగోపాలరావు, గుత్తికొండ శ్రీనివాసరావు, మల్లెల కొండయ్య, కాట్ర భాస్కరరావు, నిక్కాజె సంజయ్, దొంతిరెడ్డి కిరణ్మయి, దోనేపూడి అనురాధ, మచ్చ వాసు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# ఐర్లాండ్‌లో తెలుగు విద్యార్థుల దుర్మరణం బాధాకరం : నెట్టెం



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఐర్లాండ్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఒకరు ఎన్టీఆర్ జిల్లాకు చెందిన చిట్టూరి భార్గవ్ (25) కాగా మరొకరిని పల్నాడు జిల్లాకు చెందిన చెరుకూరి సురేష్ (26)గా గుర్తించారు. యువకుల మృతితో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన భార్గవ్(25) ఉన్నత చదువుల కోసం ఐర్లాండ్ వెళ్ళాడు. భార్గవ్ శుక్రవారం(జనవరి31) రాత్రి స్నేహితులతో కలిసి బయటికి వెళ్లగా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్గవ్తో పాటు పల్నాడు జిల్లా రొంపిచర్లకు చెరుకూరి సురేష్ (26) కూడా ప్రాణాలు కోల్పోయాడు. చేతికి అందివచ్చిన కుమారులు చనిపోవడంతో వారి తల్లిదండ్రులు రోదిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా గుండ్రాయి గ్రామానికి చెందిన చిట్టూరి భార్గవ్ కుటుంబ సభ్యులను జగ్గయ్యపేటలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ పరామర్శించారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న చిట్టూరి భార్గవ్, పల్నాడుకు చెందిన చెరుకూరి సురేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. అతి త్వరలో ఎమ్మెస్ కంప్లీట్ చేసుకుని ఉద్యోగం కూడా పొందే సమయంలో ఇలా జరగటం తీవ్రంగా కలచివేసిందన్నారు. భార్గవ్ భౌతికకాయాన్ని త్వరగా ఇండియాకు తీసుకురావాల్సిందిగా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకురావడం జరిగిందని, వెంటనే స్పందించి మంత్రి నారా లోకేష్... భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించి కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ కష్టాన్ని అధికమించే శక్తి ఆ భగవంతుడు బాధిత కుటుంబాలకు ఇవ్వాలని, నెట్టెం రఘురాం తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బీసీల పక్షపాతి చంద్రబాబు... శౌంరి శివరామప్రసాద్ గౌడ్

విజయవాడ (చైతన్యరథం): బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని మద్యం దుకాణాల్లో 10 శాతం గౌడ కులస్థులకు కేటాయించడం హర్షణీయమని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌లు శౌంరి శివరామప్రసాద్‌గౌడ్, భాస్కర్ గౌడ్‌లు వ్యాఖ్యానించారు. గత జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో కుల కార్పొరేషన్లు నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలో ఒక్క గౌడ కుటుంబానికి కూడా మేలు జరుగకపోగా, అధికారుల అండతో గీత వృత్తిదారులపై అక్రమ కేసులు బనాయించి, వారిపై దాడులు చేయించి, గీత వృత్తిని నామరూపాలు లేకుండా చేయాలని చూశాడన్నారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం బీసీ కుల కార్పొరేషన్లకు రూ. 896.79 కోట్లు విడుదల చేసిందని, రాష్ట్రంలోని బీసీలందరూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా గౌడ కులస్తులకు అన్న ఎన్టీఆర్ దగ్గరనుండి ఈనాటి చంద్రబాబు వరకు గౌడ కులస్తులకు ప్రాధాన్యతనిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. ఆనాడు ఎన్టీఆర్ గౌడ కులస్తుల అభివృద్ధి కొరకు రంపచోడవరం దగ్గర పందిరి మామిడి గ్రామంలో 60 ఎకరాలలో నీరా ప్రాజెక్టు అభివృద్ధి చేయదానికి సంకల్పించారని, ఆ తర్వాత చంద్రబాబు గీతవృత్తి దారులకు చేయూతనివ్వడానికి ఆదరణ పథకం




ద్వారా పనిముట్లు అందజేసి, గీత వృత్తిదారులకు అనుకోకుండా ప్రమాదం సంభవిస్తే చంద్రన్న బీమా ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకుంటూ, గీత వృత్తిదారులకు గీత పన్ను లేకుండా రద్దుచేసి, కార్పొరేషన్ల ద్వారా వారి అభివృద్ధి కొరకు సబ్సిడీ రుణాలు అందజేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందన్నారు.

# గోకనకొండ గ్రానైట్ క్వారీ మూసివేతపై చర్యలు తీసుకోవాలి



వినుకొండ (చైతన్యరథం): మండలం గోకనకొండ గ్రామ సమీపంలో ఉన్న స్వస్తిక్ ఎక్స్‌పోర్ట్స్ గ్రానైట్ క్వారీ కారణంగా స్థానిక ప్రజలకు, మూగజీవాలకు తీవ్ర నష్టం కలుగుతున్న నేపథ్యంలో జయపురం గ్రామ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీవాసులు ఈ నెల 22న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో చీఫ్ విప్ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ ఏడి నాగిని శనివారం క్వారీ ప్రాంతాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. క్వారీలో అక్రమ బ్లాస్టింగ్ కారణంగా కాలనీలపై రాళ్లు పడి గృహాల గోడలు పగిలిపోతున్నాయి. 200 అడుగులకు పైగా లోతు తీసిన కారణంగా నీరు నిలిచి, తేనె గుంతల్లో మూగజీవాలు పడిపోతున్నాయి. ప్రధాన రహదారి పక్కనే క్వారీ ఉండడం వల్ల ప్రజలు భయాందోళన మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నపిల్లలు క్వారీ ప్రాంతంలో ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. కాలనీకి 50 మీటర్ల దూరంలోనే క్వారీ ఉండటంతో బ్లాస్టింగ్ ధ్వనులు ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి.

ఈ అంశంపై ఏడి నాగిని కాలనీ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా గమనించి, ప్రజలకు కలిగిన నష్టాన్ని, ప్రమాదాలనుపై అధికారులకు నివేదించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు తమ ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ గ్రానైట్ క్వారీని తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతీకార రాజకీయాల కోసం కాదు.. గన్నవరం అభివృద్ధి కోసం రాజకీయంలోకి వచ్చా : యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం క్యాంప్ కార్యాలయంలో గన్నవరం టౌన్ పార్టీ ఆధ్వర్యంలో గన్నవరం ఎస్సీ కాలనీకి చెందిన 110 మంది వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తీర్థం పుచ్చుకున్నారు. గత వారం వైసీపీ టౌన్‌పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించిన రంగారావు రాజీనామా చేసి శనివారం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సమక్షంలో టీడీపీ పార్టీ లో చేరారు. వారికి యార్లగడ్డ వెంకట్రావు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. గన్నవరం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ ప్రతీకార రాజకీయాల కోసం తాను రాజకీయాలకు రాలేదని, గన్నవరం అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నానని వెల్లడించారు. 84 పంచాయితీలు వున్నా ఈ నియోజకవర్గంలో ఎస్సీ కాలనిలో తనకే ఎక్కువ మెజార్టీ వచ్చిందన్నారు. రంగారావు రాకతో గన్నవరం టౌన్ లోని ఎస్సి కాలనిలో మెజారిటీ మరింత పెరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. మీ బిడ్డల భవిష్యత్ కోసం తాను పనిచేస్తున్నానని ఇందులో భాగంగా ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మల్లవల్లి పారిశ్రామికవాడతో యువతకు ఉద్యోగాలు రావడం ఖాయమని స్పష్టం చేశారు. జాబ్ మేళాల ద్వారా అనేక మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. మంచి చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, తనకు అందరి సహకారం కావాలని కోరారు. సమిష్టిగా పనిచేయడం ద్వారా గన్నవరం నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# ఎంపీ కేశినేనిపై సీపీఐ నాయకుల విమర్శలు అర్థరహితం



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదు రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమల్లో తీసుకువచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి ఇసుక అందుబాటులోకి వచ్చింది. సీఎం చంద్రబాబునాయుడు ఆకాంక్షలను ఆచరణలో పెట్టి ఎన్టీఆర్ జిల్లాలో అనుమతి లేని ఇసుక రీచ్‌లను నియంత్రణ చేసి పేదవాడికి ఉచితంగా ఇసుక అందించాలనే ఉద్దేశ్యంతో కృషి చేస్తున్న ఎంపి కేశినేని శివనాథ్‌పై సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ చేసిన నిరాధారమైన తప్పుడు ఆరోపణలను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా తీవ్రంగా ఖండించారు. ఇసుక అక్రమ రవాణా ఎంపి కేశినేని శివనాథ్ అండదండలతో జరుగుతుందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ చేసిన నిరాధారమైన తప్పుడు ఆరోపణలు అర్థరహితమంటూ గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం నాగుల్ మీరా మీడియా సమావేశం నిర్వహించారు.

# కేంద్ర పద్దులో ఏపీకి ప్రాధాన్యం

- బడ్జెట్‌పై ఎంపీ వేమిరెడ్డి హర్షం
- బడ్జెట్‌లో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట
- కేంద్రపద్దులో ఏపీకి ప్రాధాన్యతనివ్వడం సంతోషకరం, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- అన్ని వర్గాలకు సమన్యాయం



నెల్లూరు, (చైతన్యరథం) : వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సహకారం, సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమా నికి బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆయన పేర్కొ న్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమన్నారు. మధ్య తరగతి వర్గానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేటాయింపును 5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీకి, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత..

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టిన సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు సహా.. లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు సహా ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయించడం సంతోషకర విషయమన్నారు.

అలాగే వికసిత్ భారత్ లక్ష్యాల్లో భాగంగా న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనివ్వడం గొప్ప విషయమన్నారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తూ మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించడం ద్వారా స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పడం విద్యకు కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో అర్థం అవుతోందన్నారు.

# పల్లెల్లో పండగలా పింఛన్ల పంపిణీ



నెల్లూరు, (చైతన్యరథం) : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా తోటపల్లి గూడూరు మండలం సౌత్ ఆములూరు, ముంగలదొరువులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ జరిగింది. దీనితోపాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ పండగలా సాగుతోందన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు. ఒక్క సౌత్ ఆములూరులోనే ఏడాదికి రూ.1.60 కోట్లు పింఛన్ రూపంలో పంపిణీ జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ రూ.30తో పింఛన్ పథకాన్ని ప్రారంభిస్తే చంద్రబాబు నాయుడు మొదట రూ.70కి పెంచారు. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200కి పెంచితే చంద్రబాబు నాయుడు మూడో సారి సీఎం అయ్యాకు మొదట రూ.1000, ఆ తర్వాత రూ.2000కి పెంచారన్నారు. రూ.2 వేలు నుంచి రూ.3 వేలకు పెంచేందుకు జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు నాయుడు నాలుగో సారి సీఎం అయిన వెంటనే ఒకే సారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నారన్నారు. మొత్తం రూ.4 వేలలో చంద్రబాబు నాయుడు పెంచిన మొత్తం రూ.2875 అని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏటా రూ.33 వేల కోట్లతో పింఛన్ రూపంలో పేదలకు లబ్ధి చేకూరుస్తున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

- దేవదాయ శాఖ, రెవెన్యూ మంత్రులు, ఎమ్మెల్యే సుధీర్



శ్రీకాళహస్తి, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన దిశగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేద వారికి ఆసరాగా నిలుస్తోందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి ఉదయాన్నే పెన్షన్లు తమకు ఇస్తున్నారని, ప్రభుత్వం పట్ల పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జిల్లా ఇంఛార్జి మంత్రి, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామ పంచాయతీ హరిజన వాడ నందు పలువురు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, వారు లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి పెన్షన్లను సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని మంత్రులకు తెలిపారు. ఊరందూరు గ్రామ పంచాయితీ ఊరందూరు హరిజన వాడ నందు పీ.సుబ్బమ్మ, జి. లక్ష్మమ్మ, బి. లచ్చుమ్మలకు వితంతు పెన్షన్ రూ.4000 వంతున, టి. పోలయ్యకు వృద్ధాప్య పెన్షన్ రూ. 4000 ను, కె.గోపాల్ విభిన్న ప్రతిభావంతునికి దివ్యాంగుల పెన్షన్ రూ.6000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి అందచేశారు. మంత్రులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మేలు కోరి వారి సమస్యలను అర్థం చేసుకుని దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను అందిస్తున్నారని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అని వివరించారు. ఈ కార్యక్రమంలో పిడి, డిఆర్డిఎ – వెలుగు శోభన్ బాబు, ఎంపిడిఓ రఫీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పెన్షన్ల పండగ

- దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, (చైతన్యరథం) : దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి మండలం, లంకోజనపల్లిలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. వారితో పాటు టీడీపీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి , దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, అధికారులు సీనియర్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రజల అభివృద్దే లక్ష్యంగా కూటమి ఎనిమిది నెలల పాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలు తెచ్చారన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి 2047 విజనరీగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వా నికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు నిరంతరం ప్రజల కోసం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ఆహర్నిశలు పని చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి ప్రజలకు దరి చేరుస్తున్న కూటమిపాలనను ఆదరించాలన్నారు. దావోస్ పర్యటన, ప్రజల సేవలను వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అమల్లోకి వచ్చాయన్నారు. పెన్షన్లు పంచడానికి వెళ్తుంటే ప్రతి అవ్వ, తాత ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి..!

- గండిపాలెం రిజర్వాయర్ కాలువలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!
- రైతుబిడ్డగా రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేస్తా..!
- దివంగత మాజీ ఎమ్మెల్యే పోలుబోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా..!
- ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!



ఉదయగిరి, (చైతన్యరథం): మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి వరప్రసాదిని అయిన పిఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలువలను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, కాలువల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి కుడి ఎడమ కాలువ గేట్లను ఎత్తి కాలువకు నీళ్లను వదిలారు. 15 లక్షల రూపాయలతో కాలువ పూడిక తీత పనులను పూర్తి చేసి నీటిని వదిలి రైతాంగానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పిఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ప్రాజెక్టు కట్టపై దివంగత మాజీ ఎమ్మెల్యే చెంచురామయ్య విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా పరిణమించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు పరిశ్రమలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. కాలువ పనులు పూర్తి చేసి నీటిని వదలడం ద్వారా 21 గ్రామాలకు సంబంధించిన సుమారు నాలుగువేల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 21 అడుగులు ఉండగా దాని సామర్థ్యం 35 అడుగులు అన్నారు. అందుచేత పూర్తిగా ఆయుకట్టుకు నీటిని వదలలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన మెట్ట ప్రాంత వరప్రసాది ని గండిపాలెం రిజర్వాయర్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. పురోహితులు జల హారతినిచ్చి కాలువకు నీటిని వదిలారు. అనంతరం గండిపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా అదే గ్రామంలోని మినీ గోకులాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండలం గ్రామ నాయకులు ఉన్నారు.

# మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి భేటీ

- డిప్యూటీ మేయర్ ఎంపికపై సుదీర్ఘ చర్చ
- ప్రజా సమస్యల తో పాటు కొన్ని కీలక అంశాలను మంత్రి వద్ద ప్రస్తావించిన కోటంరెడ్డి సోదరులు
- రూరల్ కార్యాలయంలో చర్చల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్



నెల్లూరు, (చైతన్యరథం) : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి తదితరులతో శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి అనేక ప్రజా సమస్యల తో పాటు పలు కీలక సమస్యలను నారాయణ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రజలపై వేసిన పన్నులు, ప్రైవేటు స్థలాల్లో కార్పొరేషన్ ఉన్నతాధికారి పేరుతో వెలసిన స్వాధీన బోర్డులపై కోటంరెడ్డి ప్రముఖంగా ప్రస్తావించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అంశంపై చర్చించారు. గతంలో మైనార్టీ వ్యక్తి డిప్యూటీ మేయర్‌గా ఉన్న నేపథ్యంలో ఈసారి మైనారిటీకి ఈ పదవి ఇవ్వాలా లేదా ఓసీలకు కేటాయించాలా అనే అంశంపై తిరువూరు నేతలు చర్చించారు. డిప్యూటీ మేయర్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.

కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నిర్ణయించిన అభ్యర్థికే తమ మద్దతు ఉంటుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. నారాయణతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగర పరిధిలోని డివిజన్ల కార్పొరేటర్లతో చర్చించి డిప్యూటీ మేయర్‌కు సంబంధించి తుది అభ్యర్థిని ఎంపిక చేస్తారని, నెల్లూరు రూరల్ కార్పొరేటర్లతో కూడా తాను చర్చిస్తానని నారాయణ ఎంపిక చేసిన అభ్యర్థికి మద్దతు తెలిపి ఆయనను గెలిపించి తీసుకొని వస్తామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. మూడో తేదీ ఉదయం నెల్లూరు నగర రూరల్ నియోజకవర్గం సమావేశం రూరల్ కార్యాలయంలో ఉంటుందని, ఇక్కడ అల్పాహారం చేసిన అనంతరం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఇతర కార్పొరేటర్‌లతో కలిసి కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్తామన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంపై కేంద్రం శ్రద్ధ.. ఏపీకి శుభపరిణామం

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



సర్వేపల్లి, (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ కోడలు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈ రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సమన్యాయంగా కనిపిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపే ర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. గ్రామీణ అభివృద్ధికి రూ. 2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ. 98 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రానికి అప్పు పరపతిని(ఎఫ్ఆర్‌బీఎం) జీరోకి చేర్చారని విమర్శించారు. గత ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన ఏపీని అన్నివిధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ఆనందదాయకమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని కూడా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తమ ప్రసంగంలో ప్రస్తావించారు. దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామ న్నారు. రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# మాట నిలబెట్టుకున్న సీఎం

- పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే
- రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోలా



ఒంగోలు, (చైతన్యరథం) : ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబుదే అని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటించారు. బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసనసభ్యుడు ముత్తుముల అశోక్‌రెడ్డి మొదటగా బెస్తవారిపేట మండలం, చిన్నఓబీనేనిపల్లె గ్రామంలోని లబ్దిదారులకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఉన్న 3 వేల పెన్షన్, రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 15 వేలు చేశామని ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఆర్డీఏ తెళ్ళ రవికుమార్, స్థానిక సర్పంచ్ బోయిళ్ళ శ్రీనిశ్వర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సొరెడ్డి మోహన్ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

- అవ్వా తాతలకు ఆర్థిక భరోసా కోసమే 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచారు.
- భావి తరాల బంగారు భవిష్యత్తు కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు.
- అక్కా చెల్లెళ్లకు మూడు సిలిండర్లు ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్నాం.
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



బుచ్చిరెడ్డిపాలెం, (చైతన్యరథం) : జీవిత చరమాంక దశలో అవ్వా తాతలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచాంని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చి మండలం విలియమ్స్ పేట గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఆమె ఇంటింటికీ తిరిగి పెన్షన్లు అందచేశారు. ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు విచారించారు. వివిధ సమస్యలపై స్థానికులు యిచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందించే సామర్థ్యం ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. దివ్యాంగులు సైతం మరొకరిపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితం గడిపేందుకై గతంలో ఇస్తున్న మొత్తాన్ని రెట్టింపు చేసి 6 వేలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించినా సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఐదేళ్లకు సరిపడా సంక్షేమం, అభివృద్ధికి సీఎం చంద్రబాబు పునాదులు వేస్తున్నార న్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో గ్రామీణాభివృద్ధి శాఖ పల్లెలను ప్రగతి బాట పట్టిస్తుందన్నారు. సచివాలయ అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాలలో సమస్యలపై స్థానిక నాయకులు దృష్టి సారించాలని కోరారు. ఏ సమస్య వున్నా నేరుగా తనను సంప్రదించాలని నియోజకవర్గ ప్రజానీకానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపీడీఓ శ్రీహరి, తహసీల్దార్ అద్దంకి వెంకటేశ్వర్లు, టీడీపీ రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవీ శేషయ్య, టీడీపీ నాయకులు పుట్ట సుబ్రహ్మణ్యం, యర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి,కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, (చైతన్యరథం) : వృద్ధులకు, వికలాంగులకు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ కింద లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ జరిగింది. కాలనీలో తిరిగి పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. కాశిరెడ్డి కాలనీ వాసులు వారి సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ వృద్దురాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది తీరు మార్చుకోవాలని, విధులకు సమయానికి హాజరు కావాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం దిశగా పని జరిగేలా చూడాలని కమిషనర్ డేనియల్ జోసెఫ్‌ను ఆదేశించారు.

# ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో పించన్ల పంపిణీ



నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజక వర్గం 47వ డివిజన్‌లో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో, తెల్లవారు జమున 5:30 గంటలకే నెల్లూరు జిల్లాలోని మొట్టమొదటిగా పింఛను పంపిణీని ప్రారంభించారు. ఇతర అధికారులతో కలిసి లబ్ధిదారు ఇంటికి వెళ్లి స్వయంగా పింఛను అందజేశారు. దివ్యాంగ పింఛన్ రూ. 6,000 అందించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధర్మవరం సుబ్బారావు సమస్యల పట్ల స్పందిస్తూ వారికి మెరుగైన చికిత్స అందించేందుకు గవర్నమెంట్ ఆసుపత్రిలో మాట్లాడతానని చెప్పి, కిడ్నీ వ్యాధి (డయాలసిస్) పేషెంట్‌కి 10,000 పింఛను అందజేశారు. అలాగే పలువురు వృద్ధులకు పింఛను కూడా అందజేశారు. నారాయణరావు పేట , గిడ్డంగి వీధి చిన్న బజార్ , గర్ని వీధి , కొరడా వీధి కామాటి వీధి సెంటర్లో వృద్ధులు వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అలాగే మన రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, కల్వకుంట భాస్కర్ కంచి కృష్ణ , కవిత, కంచి రాధాకృష్ణ, మునికృష్ణ, సునీత, సారిక, నాగలక్ష్మి , ప్రియాంక, సునీత, చైతన్య , సాయిరాం, వందన , కంచి కిరణ్ , విరమల్లు చంద్ర, మధు చిలకపాట పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తెలిసిన నేత సీఎం చంద్రబాబు

- పెంచన్ల పంపిణీ చేసిన చంద్రగిరి ఎమ్మెలే పులవర్తి



చంద్రగిరి, (చైతన్యరథం) : ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ను అవ్వ, తాత, వికలాంగులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని ముంగిలపట్టు పంచాయతీ కొంగరవారిపల్లిలో అధికారులు,కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటకీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పెన్షన్‌దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల 1వ తేదీన క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ జరుగుతుందని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ







పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట

*కదిరి, (చైతన్యరథం) :* కదిరి రూరల్ ముత్యాల చెరువు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు పెన్షన్లు పంణీ చేసిన కదిరి ఎమ్మెల్యే పడను. వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు

**ఆళ్లగడ్డలో....**



*ఆళ్లగడ్డ:* ఆళ్లగడ్డ పట్టణంలోని శోభమ్మ కాలనీలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. గవర్నమెంట్ ఉద్యోగస్తుల మాదిరిగా ఒకటో తారీకునే కచ్చితంగా పింఛన్ పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలిపారు. 200 పింఛన్ నుండి 2000 వేల వరకు పెంచిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం 2000 నుంచి 3000 పెంచుతానని చెప్పిన జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు పెంచింది కానీ ఇచ్చిన మాట ప్రకారం 4000 పింఛన్ ఇస్తానని గెలిచిన వెంటనే వికలాంగులకు 6000 మంచంలో నుండి లేవ లేని 15000 వేలు పెంచి ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిన చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల్లో ఈ ఆదరణ ఓర్వలేక వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ ప్రెస్ మీట్ లు పెడుతున్నారన్నారు. శుక్రవారం శోభమ్మ కాలనీలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి టీడీపీ కుటుంబ ప్రభుత్వం గురించి సంతోషంగా మాట్లాడుతూ చెబుతున్నారన్నారు. ఒకటో తారీకు పింఛన్లు ఇస్తూ మా అందరినీ ఆదుకుంటున్నారని కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం దోచుకోవడానికే తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని ప్రజలకు అర్థమయిపోయిందన్నారు. ఆళ్లగడ్డ నుండి అమరావతి వరకు ప్రతి ఒక్క నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రతి ఒక ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పనులు చేసి పెడుతున్నారని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఆళ్లగడ్డ అభివృద్ధి జరగలేదన్నారు. తమ పాలనలో ఆళ్లగడ్డలో సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువలు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ఆళ్లగడ్డ ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.

**పాణ్యంలో ...**

*పాణ్యం,:* కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం లో "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ" కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగ శేషాచల రెడ్డి, గ్రామ సచివాలయం ఉద్యోగులు, గ్రామ ముఖ్య నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

**సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ**

*జూపాడు బంగ్లా, :* జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన నక్క శేఖర్‌కి



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 40,000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే జయసూర్య అందించారు. లబ్ధిదారుడు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే జయసూర్యకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాధ్ రెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, పెద్దన్న, సుధాకర్, రఘు, సుబ్బన్న, నరసింహ, బాబు, గ్రామ, మండల నాయకులు పాలొన్నారు.

**మడకశిరలో...**

*మడకశిర, :* మడకశిర మండలం, ఎం.అనంతపురం, సి.రంగాపురం, అయ్యవారిపల్లె గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. పెన్షనర్లకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఇంటివద్దకే పెన్షన్లు అందడం మీద పెన్షనర్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ల పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని పెన్షనర్లను ఆరా తీశారు. ఇంటివద్దకే ప్రతినెల పెన్షన్లు అందడం పట్ల పెన్షనర్లు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాప్తాడులో..**



**ఎమ్మెల్యే పరిటాల సునీతతో లబ్ధిదారుల ఆనందం**

నెలనెలా ఒకటవ తేదీన ఉదయాన్నే తమకు వేతనంలా ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో లబ్ధిదారులు తన ఆనందాన్ని పంచుకున్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ ముత్యాలంపల్లి గ్రామంలో ఆమె ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయాన్నే గ్రామానికి వెళ్లి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరిస్తూ పింఛన్లు పంపిణీ చేశారు. దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారు తమ సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. పింఛన్ నెల నెలా ఇంటి వద్దకే తెస్తున్నారా అని ఆరా తీశారు. తమకు పింఛన్లు అందుతున్నాయని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దేవుడిలా మాకు సాయం చేస్తున్నారని వారన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మాట ఇచ్చినట్టుగానే వెయ్యి రూపాయలు పెంచి పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం ఇది అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో పార్టీలు చూసి పింఛన్లు ఇచ్చారన్నారు.

# పేదల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట

## ఏపీ అభివృద్ధికి సహకారం హర్షణీయం : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



*పుట్టపర్తి, (చైతన్యరథం) :* మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి తీసుకొచ్చిన సామాన్య జనులకు ఉపయోగపడే బడ్జెట్ ఇది అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సామాన్యుల సంక్షేమానికి అత్యుత్తమ బడ్జెట్ అన్నారు. ఈ ప్రభుత్వం లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించడం అభినందనీయం అన్నారు. ఇప్పుడు రూ. లక్ష ఆదాయం సంపాదించే వారికీ కూడా ఆదాయపు పన్నులేదన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలవరానికి బ్యాలన్స్ 12 వేల కోట్లు తోపాటు 5936 కోట్లు అమరావతికి 15,000 కోట్లు విశాఖ స్టీల్ 296 ప్లాంట్‌కు వేల కోట్లు బడ్జెట్ కేటాయించడం అభినందనీయం ఏపీలో వెనుకబడిన జిల్లాలకు 155 కోట్లు ప్రకటించడం అభినందనీయం. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతాంగానికి మూడు లక్షల నుంచి 5 లక్షల వరకు రుణపతి పరిమితి పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రధాని మోదీ ప్రభుత్వం మధ్యతరగతి వర్గాల్ని దృష్టిలో ఉంచుకొని మంచి బడ్జెట్ రూపొందించిచారన్నారు. ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్‌తో నిరూపితమ యిందన్నారు, ప్రజల ఆదాయం మెరుగైందన్నారు. దానికి తగ్గట్లుగానే పన్ను మినహాయింపులు కేంద్రం ఇస్తూ ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పించిన కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఈ సందర్భంగా ఏపీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్**
**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాణాధర మందుల ధరలను తగ్గేలా నిర్ణయించడం ప్రభుత్వ మానవతా దృక్పధానికి నిదర్శనమన్నారు. వ్యవసాయ రైతులకు రూ.3 లక్షల నుంచి ఐదు లక్షల వరకు ఎకరాకు రుణ పరిమితి పెంచడం హర్షనీయం. ప్రతి ఒక్క రంగానికి కేంద్రం పురోగమించడానికి అవసరమైన వనరులు సమకూర్చడం దగ్గర నుంచి పన్నుల భారం తగ్గించడం వరకూ ఎన్నో చర్యలు తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు అదనపు సాయం చేయడానికి, సవరించిన అంచనాలను కేంద్రం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప వరం. అన్ని కేంద్ర పథకాల్లోనూ ఏపీకి మంచి వాటా ఉంటుంది. అమరావతికి గత బడ్జెట్‌లో చేసిన సాయంతో రూ. 40 వేల కోట్లు పనులు ప్రారంభమవుతున్నాయి. వచ్చే నాలుగేళ్లలో హడ్కో, ప్రపంచబ్యాంక్ సహా వివిధ వర్గాల నుంచి నిధులు వస్తాయి. డబుల్ ఇంజిన్ పాలన ప్రయోజనాలను ఏపీ గరిష్టంగా పొందుతోంది. విమాన కనెక్టివిటీ లేని కొండ ప్రాంతాలు, ఈశాన్య ప్రాంతాల్లో ఉడాన్ పథకం కింద చిన్నచిన్న విమానాశ్రయాలు, హెలిప్యాడ్‌లు నిర్మించే పథకాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. దీని వల్ల అరకు, పాడేరుకు



విమాన కనెక్టివిటీ ఏర్పాటు చేసే అవకాశం ఏపీకి లభించబోతోంది. ఇంత అద్భుతమైన బడ్జెట్ ప్రకటించిన నరేంద్ర మోడీకి ,ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కి, ఏపి ప్రభుత్వం తరఫున ,రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమాల సమాహారం

## పాల్తూరు త్రాగునీటి పథకానికి 24 గంటల విద్యుత్ - పెన్షన్ల పంపిణీలో మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్ కుమార్



విడపనకల్లు, (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామ ప్రజలు మంత్రి, కలెక్టర్‌లకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి నెల ఒకటో తారీఖున 4,000 రూపాయలను ఇంటి వద్దకే వెళ్లి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఏదో ఒక గ్రామంలో పర్యటన చేస్తూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతున్నదన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటో తారీఖున ఏదో ఒక గ్రామంలో పర్యటించి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. అంటే ఈ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతున్నదని తెలిపారు. ఆర్థికంగా ఎంత భారంగా ఉన్నా, కష్టమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నా, ఉన్న శక్తినంత వినియోగించి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఇంకా రాబోయే కాలంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ రైతులను ఆదుకునే కార్యక్రమ ఇలాంటివి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తూ, ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి సమ తూకంలో తీసుకెళ్లడం కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని తెలిపారు. ఈ ప్రభుత్వంలో పింఛన్ మూడు నెలలు పాటు ఎవరికైనా రాకున్నా, వారికి ఒకేసారి మూడు నెలల పెన్షన్ అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి సంబంధించి 9 గంటల వ్యవసాయ విద్యుత్తు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను 24 గంటలు పాటు నిరంతరం విద్యుత్ అందించే విధంగా మార్పు చేసి ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించారు. పాల్తూరు గ్రామంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను ఒకటవ తేదీనే వంద శాతం పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీపై ఉదయం నుంచే మానిటర్ చేస్తున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయం తెలియజేశారు.

**చాలా సంతోషంగా ఉంది : సన్నన్నగారి శాంతమ్మ**

ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారురాలు, ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో మాది నిరుపేద కుటుంబం. నాకు వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు అందించారు. గత ప్రభుత్వం నాకు 3 వేల రూపాయల పెన్షన్ అందించేది



కాగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ రెండింతలు చేసి అందిస్తున్నారు. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. నేను, నా భర్త, నా పిల్లలు పింఛన్ డబ్బులు పైన ఆధారపడి జీవిస్తున్నాము. పేదవారిని ఆదుకుంటున్న చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: చాగునూరు మరెక్క**

నాకు వృద్ధాప్య పెన్షన్ 4,000 రూపాయలను రాష్ట్ర ఆర్థిక మంత్రి కలెక్టర్ ఇంటి వద్దకే వచ్చి అందించారు. ఇది కలలో కూడా ఊహించలేదు. గతంలో 3,000 రూపాయల పెన్షన్ వస్తుండగా, ఒకేసారి వెయ్యి రూపాయలను పెంచి 4,000 రూపాయల పెన్షన్ అందించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ మా లాంటి వృద్ధులకు ఎంతగానో అండగా నిలుస్తోంది. ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి. శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఓ షకీలా బేగం, తహసీల్దార్ టి. కె. చంద్రశేఖర్, ట్రాన్స్కో ఎ.ఇ సత్యం, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### కందులు కొనుగోలు చేసిన

# వారంలోగా రైతుల ఖాతాల్లో నగదు జమ

- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత
- జిల్లా వ్యాప్తంగా గోకులాలు ఏర్పాటు
- ఒక్కో మండలానికి ఒక్కో డ్రోన్ కేటాయింపు
- చంద్రబాబు రైతు పక్షపాతి మంత్రి సవిత



రొద్దం/ చోలేమర్రి, (చైతన్యరథం) : సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానిది రైతుల పక్షపాతమని, కందుల పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని, వారం రోజుల్లో నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. మండలంలోని చోలేమర్రిలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సభనుద్దేశించి ఆమె మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,718 కోట్లను అందజేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 2.64 లక్షల మంది లబ్ధిదారులకు రూ.115 కోట్ల వరకు అందజేస్తున్నామన్నారు. పెనుకొండలో 41 వేల మందికి పెన్షన్‌దారులకు రూ.18 కోట్లు, రొద్దం మండలంలో 7,344 మంది రూ.3.17 కోట్లు, చోలేమర్రి గ్రామంలో 327మందికి రూ.14.50 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ అందజేయడంలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సీఎం చంద్రబాబు సాధారణ పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ.3 వేల నుంచి 6 వేలకు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడేవారికి రూ.15 వేల వరకు పెన్షన్లు పెంచారన్నారు. ఒకటో తేదీన ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం అయితే, ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తూ, లబ్ధిదారుల అండగా నిలుస్తున్నామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు హామీలు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లు పెంచామని, గ్యాస్ సిలెండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని మంత్రి గుర్తు చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నామన్నారు. భావితరాలకు రాజధాని అమరావతిని అందిస్తున్నామని, పోలవరం పూర్తి చేస్తున్నామని తెలిపారు.

**రొద్దంలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం**

పల్లె పండుగ పేరుతో ప్రతి గ్రామంలోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలంలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, చోలేమర్రి గ్రామంలో 25 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని మంత్రి తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు.

**గోకులాల నిర్మాణాలు**

రొద్దం మండలంలో 20 గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో మరిన్ని గోకులాలు నిర్మించబోతున్నామన్నారు. ఎంతో మంది రైతులు గోకులాల నిర్మాణానికి ముందుకొస్తున్నారన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధ పరిశ్రమల అభివృద్ధిపైనా తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లా వ్యాప్తంగా నూతన పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. 'మన బిడ్డలకు మనూరులోనే ఉద్యోగాల కల్పించాలన్నదే' తన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

**ఒక్కో మండలానికి ఒక్కో డ్రోన్ కేటాయింపు**

సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి అని, అన్నదాతలకు మేలుకలిగేలా అనేక పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. గడిచిన 5 ఏళ్లలో నాటి జగన్ ప్రభుత్వం రైతులను పూర్తి పట్టించుకోవడం మానేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే...రైతులకు లబ్ధి కలిగేలా పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాలను చేపట్టారన్నారు. నేరుగా రైతుల వద్దకే అధికారులు వచ్చి, ఏయే పంటలు వాడాలి, వాటికి ఏరకమైన పురుగు మందులు, యూరియా వాడాలో తెలియజేస్తున్నారన్నారు. ఇటీవలే రైతులకు ట్రాక్టర్లు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేశామన్నారు. త్వరలో డ్రిప్ ఇరిగేషన్ కోసం పరికరాలు అందించబోతున్నామన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఒక్కో మండలానికి రూ.15 లక్షల విలువైన డ్రోన్‌ను కేటాయిస్తున్నామన్నారు.

**కందుల కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం**

జిల్లాలో అత్యధికంగా రైతులు కందులు సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. కందుల పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే సచివాలయాల ద్వారా కందులు కొనుగోలు చేపట్టామన్నారు. క్వింటాళ్లకు రూ.7,550లు చేస్తున్నామన్నారు. కందులు కొనుగోలు చేసిన వారం రోజుల్లో నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమచేస్తున్నామన్నారు. కందులు కొనుగోలు అవసరమైన సంచులను సైతం ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు.

**చోలేమర్రి వాసుల రుణం తీర్చకుంటా...**

గడిచిన ఎన్నికల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేయకున్నా తనకు చోలేమర్రి వాసులు అధిక మెజార్టీ అందించారని, గ్రామస్తులకు రుణపడి ఉన్నానని మంత్రి సవిత తెలిపారు. గ్రామంలో అభివృద్ధికి పెద్దపీట వేసి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

- రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి
- నూతన ఆసుపత్రి భవనాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి
- అధికారులకు ఎం.ఎస్.రాజు, ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆదేశం



మడకశిర, (చైతన్యరథం) : వైద్యం కోసం వచ్చిన రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిని ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి పరిశీలించారు. అధికారులను పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన ఆసుపత్రి భవనాన్ని త్వరితగతిన అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులను ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి ఆప్యాయంగా పలకరించారు. వారికి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, దీనికి అనుగుణంగా సిబ్బంది కట్టుబడి పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**కందుల కొనుగోలు కేంద్రం పరిశీలన**

ఆర్.అనంతపురంలో నిర్మించిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. రైతులు పండించే కందులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన పీఏసీ గోడౌన్ ను కూడా ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి ప్రారంభించారు. అనంతరం గోడౌన్ లో పర్యటించి పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 140 కోట్ల ప్రజల ఆశలు తీర్చే బడ్జెట్

## - దేశ అభివృద్ధి ప్రస్థానంలో ఇదో మైలురాయి
## - ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రధాని మోదీ అభినందనలు



న్యూఢిల్లీ: ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి ప్రస్థానంలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మోదీ ప్రశంసలు కురిపించారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ. 12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ. 12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు.

సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్స్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హొటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో హొటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని తెలిపారు.

### ఇది విజనరీ బడ్జెట్: కేంద్ర మంత్రుల ప్రశంసలు


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ -2025పై పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రశంసలు కురిపించారు. ఇది విజనరీ బడ్జెట్ అని, అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్ అని అభివర్ణించారు. వరుసగా ఎనిమిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు కేంద్ర హెూ మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, తదితరులు అభినందనలు తెలిపారు.

### మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా



కేంద్ర బడ్జెట్‌పై అమిత్‌షా.. ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రిని అభినందించారు. ''ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతున్న, బెస్ట్ ఇండియా నిర్మాణం దిశగా మోదీ ప్రభుత్వ విజన్‌కు బడ్జెట్- 2025 ఒక బ్లూప్రింట్. రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, బాలల విద్య, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ నుంచి స్టార్టప్, ఇన్నొవేషన్ వరకూ ప్రతి రంగంపైన బడ్జెట్‌లో దృష్టి సారించారని అమిత్‌షా అన్నారు. మధ్యతరగతి వర్గం ఎప్పుడూ మోదీ హృదయంలో ఉంటారని, 12 లక్షల ఆదాయం వరకూ జీరో టాక్స్ వల్ల మధ్యతరగతి వర్గానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, లబ్దిదారులందరికీ ఈ సందర్భంగా అభినందలు తెలుపుతున్నానని అన్నారు.

### స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్



బీజేపీ 3.0 బడ్జెట్‌పై శివరాజ్ సింగ్ చౌహాన్ సంతోషం వ్యక్తం చేశారు. ''స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. అభివృద్ధి భారత్ నిర్మాణాన్ని సాధించడానికి అవసరమైన పట్టుదల, గట్టి నమ్మకం బడ్జెట్‌లో కనిపించింది. బడ్జెట్‌లో వ్యవసాయం, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. మధ్యతరగతి వర్గానికి భారీ గిఫ్ట్ ఇచ్చారు. ఆదాయం పన్ను పరిమితి రూ. 12 లక్షలకు పెంచుతారని ఏ ఒక్కరూ ఊహించలేదఅన్నారు. అన్నిరంగాల అభివృద్ధిపై బడ్జెట్ దృష్టి సారించిందన్నారు. ప్రజాసంక్షేమం, మానవతా దృక్పథంతో బడ్జెట్ రూపొందించినందుకు ప్రధాన మంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

### ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరీ



ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ సహా సంస్కరణలు, యువనాయకత్వం, కమ్యూనిటీ పార్టిసిపేషన్, మహిళా సాధికారత, కేంద్ర రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధికి బడ్జెట్ పట్టం కట్టిందని నితిన్ గడ్కరీ అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, డిజిటల్ విస్తరణ, మౌలిక సదుపాయలతో సంపద వృద్ధి పెరుగుతుందన్నారు.

అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్

అభివృద్ధి భారత్ దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల సాకరం దిశగా రూపొందించిన అద్భుతమైన బడ్జెట్ ఇదని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. యువత, పేదలు, రైతులు, మహిళలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు.

కాగా, బీజేపీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని పేదలు, యువకులు, రైతులకు లబ్ధి చేకూర్చడమే కాకుండా, మహిళా సాధికారణ, యువతకు ఉద్యోగావకాశాలు కల్పనకు దోపదపడుతుందని హర్యానా సీఎం నయబ్ సింగ్ సైనీ అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ. 5 లక్షలకు పెంచడం వల్ల తమ (హర్యానా) రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

ఇది గొప్ప బడ్జెట్ అని, ముఖ్యంగా మధ్యతరగతి వారికి ఎంతో ప్రయోజనం చేకూరే బడ్జెట్ అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రశంసించారు. రూ. 12 లక్షల వరకూ పన్ను మినహాయింపు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మైలురాయని అన్నారు. వ్యవసహాయం రంగంలోనూ పలు స్కీమ్‌లు ప్రవేశపెట్టారని, ఇది పాథ్‌బ్రేకింగ్ బడ్జెట్ అని కొనియాడారు.

## నిర్మలా సీతారామన్.. రెండో అతి చిన్న బడ్జెట్ ప్రసంగం



ఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శనివారం పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. నిర్మలా సీతారామన్ ఈసారి కేవలం 75 నిమిషాల బడ్జెట్ ప్రసంగం మాత్రమే చేశారు. గతంలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన వారి జాబితాలో నిర్మలా సీతారామన్ కూడా ఉన్నారు. కానీ ఈసారి ఒక గంటా 15 నిమిషాలు మాత్రమే బడ్జెట్ ప్రసంగం చేశారు. నిర్మలా సీతారామన్‌కు ఇది రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగం. ఇంతకుముందు, 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు. అత్యధికసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. 2020లో నిర్మలా సీతారామన్ 2 గంటల 40 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారు. బడ్జెట్ చరిత్రలో ఇది సుదీర్ఘ ప్రసంగం.

నిర్మలా సీతారామన్ 2019లో 137 నిమిషాలు, 2020లో 160 నిమిషాలు, 2021లో 110 నిమిషాలు, 2022లో 93 నిమిషాలు, 2023లో 87 నిమిషాలు, 2024 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా 56 నిమిషాలు, 2024 పూర్తిస్థాయి బడ్జెట్ సందర్భంగా 85 నిమిషాలు, ప్రస్తుత 2025 బడ్జెట్ సందర్భంగా 75 నిమిషాల పాటు ప్రసంగం

## మూడేళ్లలో 200 కొత్త వందేభారత్ రైళ్లు

### - రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్



ఢిల్లీ: రాబోయే రెండు, మూడేళ్లలో దేశంలో 200 కొత్త వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉందన్న ఆయన.. భారీ మొత్తంలో కేటాయింపులతో భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణాన్ని మరింతగా విస్తరించేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. వచ్చే రెండు మూడేళ్ల కాలంలో 200 కొత్త వందేభారత్ రైళ్లు (స్లీపర్/చైర్ కార్ వేరియంట్లు), 100 అమృత్ భారత్, 50 నమో భారత్ ర్యాపిడ్ రైళ్లు, 17,500 జనరల్ నాన్ ఏసీ కోచ్‌లు రాబోతున్నాయని తెలిపారు. కొత్త అమృత్ భారత్ రైళ్లతో తక్కువ దూరం ఉన్న నగరాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుందన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రైల్వే శాఖకు రూ. 2.52 లక్షల కోట్లకు పైగా కేటాయింపులు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అశ్వినీ వైష్ణవ్ కృతజ్ఞతలు తెలిపారు. కొత్త రైళ్లు, ఆధునిక కోచ్‌లు దిగువ, మధ్యతరగతి ప్రజలకు సేవలందించడంలో ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. రాబోయే నాలుగైదేళ్లలో రూ. 4.6లక్షల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. కొత్త లైన్ల నిర్మాణం, డబ్లింగ్, కొత్త నిర్మాణాలు, స్టేషన్ ఆధునికీకరణ, ఫ్లైఓవర్‌లు, అండర్‌పాస్‌ల నిర్మాణం సహా పలు పనులు ఇందులోకి వస్తాయని పేర్కొన్నారు. జనరల్ కోచ్‌ల తయారీ ప్రస్తుతం కొనసాగుతోందని.. ఈ ఏడాది మార్చి చివరి నాటికి 1400 కోచ్‌ల తయారీ పూర్తవుతుందని చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2వేల జనరల్ కోచ్‌ల తయారీ లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అలాగే, 1000 కొత్త ఫ్లైఓవర్‌ల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే సరికి 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేస్తామని తెలిపారు.

## ఛత్తీస్ గఢ్‌లో ఎన్‌కౌంటర్.. 8 మంది మావోలు హతం

ఛత్తీస్ గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఆటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్ఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. శనివారం ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ సాయంత్రం వరకు కొనసాగిందని అధికారులు వెల్లడించారు. అడవుల్లోకి పారిపోయిన మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# నోవీసాడ్ దిశగా విద్యార్థి దండు!

### డాన్యూబ్ నదిపై వంతెనల దిగ్బంధానికి ప్రణాళిక - అవినీతి వ్యతిరేక ఉద్యమానికి పెరుగుతున్న మద్దతు

సెర్బియాలో అవినీతి వ్యతిరేక ఉద్యమంలో భాగంగా సమ్మె చేస్తున్న విద్యార్థులు శుక్రవారం గ్రామీణ ప్రాంతాలగుండా ప్రదర్శనలు చేపట్టారు. దేశ ఉత్తరప్రాంత నగరమైన నోవీసాడ్‌లో డాన్యూబ్ నదిపై నిర్మించిన మూడు వంతెనలను ఈ వారాంతంలో దిగ్బంధించనున్నారు. నోవీసాడ్‌లో గతేడాది నవంబరు 1న రైల్వేస్టేషన్ ముఖద్వారం పైకప్పు కూలి 15మంది మరణించారు. దీంతో విద్యార్థులు అవినీతి నిర్మూలన ఉద్యమానికి దిగారు. రైల్వేస్టేషన్ ప్రమాదానికి మూడు నెలలు కావస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని వంతెనల దిగ్బంధానికి పిలుపునిచ్చారు. నిర్మాణరంగంలో అవినీతిని వ్యతిరేకిస్తూ చిన్నగా మొదలైన ఈ ఉద్యమం ఇప్పుడు ఏకంగా దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ ఉచిచ్‌కు తీవ్రమైన సవాలు విసురుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్ పైకప్పు కూలినప్పటి నుంచి ఆందోళనకారులు దేశవ్యాప్తంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 15 నిమిషాలు మౌనం పాటిస్తున్నారు. ఈ క్రమంలో రాజధాని బెల్‌గ్రేడ్‌లోని ప్రధాన కూడలిలో శుక్రవారం మౌనం పాటిస్తున్న సమయంలో ఆందోళనకారులపైకి కారు దూసుకెళ్లింది. సమీపంలోని మానసిక కేంద్రంలో పని చేస్తున్న ఇద్దరు మహిళా వైద్యులు ఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. వారి తలలు పాదచారుల బాటకు బలంగా తాకినట్టు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఆందోళనల సమయంలో దాడులు జరగడం ఇదే తొలిసారి కాదు. గతంలో ప్రభుత్వ అనుకూల మద్దతుదార్లు రెండుసార్లు కార్లతో ఆందోళనకారులపైకి దూసుకెళ్లారు. ఈ ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం నోవీసాడ్ దిశగా ఉల్లాసంగా సాగిపోతున్న విద్యార్థులకు ఇండిజాలో స్థానికుల నుంచి అనూహ్య మద్దతు లభించింది. కొంతమంది తమ కార్ల హారన్లు మోగిస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. మరికొందరు ఇళ్లనుంచి బయటకు వచ్చి విద్యార్థులకు ఆహారం, పానీయాలు సైతం అందజేశారు. నోవీసాడ్‌కు 40 కిలోమీటర్ల దూరంలోని ఇండిజాకు గురువారం విద్యార్థులు చేరుకోగా స్థానికులు బాణసంచా కాల్చుతూ స్వాగతం పలికారు.



వీరిలో చాలామంది ఓ ఫుట్బాల్ మైదానంలో రాత్రివేళ విశ్రమించారు. విపరీతమైన శీతల వాతావరణం అక్కడ నెలకొన్నా విద్యార్థులు ఆరుబయటే గుడారాల్లో విశ్రమించారు. మరోవైపు, ప్రపంచంలో ఎక్కడ అవకాశాలు లభిస్తే అక్కడకు భారీగా వలసపోయే ప్రజలున్న సెర్బియాలాంటి దేశంలో ఆందోళనకారుల బలం, అంకితభావం పరిశీలకులను విస్మయానికి గురిచేస్తోంది.

# వెనుదిరిగిన కిమ్ సేన

### రష్యా-ఉక్రెయిన్ వార్..



క్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధంలో రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా సైన్యం పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ పోరులో పాల్గొన్న కిమ్ సైనికులు తమతో పోరాడలేక వెనుదిరుగుతున్నట్టు కీవ్ అధికారులు తెలిపారు. 'గత మూడు వారాలుగా మాతో యుద్ధంలో పాల్గొన్న ఉత్తరకొరియా సైనికులకు సంబంధించి ఎలాంటి కార్యకలాపాలను గుర్తించలేదు. మా సైనికుల చేతిలో ఓడిపోయి భారీ నష్టాలు చవిచూడటంతో వారు వెనుదిరిగినట్టు విశ్వసిస్తున్నాం' అని స్పెషల్ ఆపరేషన్ ఫోర్సెస్ ప్రతినిధి ఒలెక్సాండర్ కింద్రాటెంకో తెలిపారు. ఇక, కీవ్ అధికారులు పేర్కొన్న విషయంపై స్పందించేందుకు క్రెమ్లిన్ నిరాకరించింది. 'దీనిలో భిన్నమైన వాదనలున్నాయి. ప్రతిసారీ వ్యాఖ్యానించలేం' అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు.

దాదాపు మూడేళ్లుగా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్ చొరబాటును అడ్డుకునేందుకు సరిహద్దు ప్రాంతమైన కుర్స్క్‌లో రష్యా తన సైన్యాన్ని మోహరించింది. ఇందుకుగాను దాదాపు 10 వేలమంది కిమ్ సైనికులు సాయపడుతున్నారు. ప్రత్యేక శిక్షణ అనంతరం వీరిని కదన రంగంలో దింపినప్పటికీ.. మాస్కో, కొరియన్ సైనికుల మధ్య భాష సమస్య కారణంగా సమన్వయం లోపించింది. ఈ క్రమంలోనే కిమ్ సైనికులు తమ దళాల చేతిలో మృతి చెందుతున్నారని కీవ్ ప్రకటించింది. చనిపోయిన సైనికుల ముఖాలను గుర్తుపట్టకుండా మాస్కో సేనలు కాల్చేస్తున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలుమార్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఇరు దేశాధ్యక్షులు శాంతి చర్చలకు ముందుకురావాలని ఆయన కోరారు. ఈ చర్చలకు వచ్చేందుకు రష్యా నిరాకరిస్తే వారిపై ఆంక్షలు విధిస్తానని హెచ్చరికలు జారీ చేశారు.

# బలూచిస్థాన్‌లో తీవ్ర ఘర్షణలు

### ఉగ్రవాదులపై సైనిక దాడిలో 30మంది మృతి




పాకిస్థాన్‌లోని నైరుతి బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. భద్రతా సిబ్బంది, ఉగ్రవాదుల మధ్య జరిగిన పరస్పర దాడిలో మొత్తం 30మంది మృతి చెందారు. వీరిలో 18మంది భద్రతా సిబ్బంది కాగా.. 12మంది ఉగ్రవాదులు ఉన్నట్టు పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. కలాట్ జిల్లాలోని మంగోచార్ ప్రాంతంలో ఉగ్రవాదులు రోడ్డును బ్లాక్ చేసేందుకు దుష్టచర్యలకు యత్నించగా.. భద్రతా సిబ్బంది తీవ్రంగా ప్రతిఘటించారు. జనవరి 31-ఫిబ్రవరి 1 మధ్య కొనసాగిన ఈ ఆపరేషన్లో 18మంది సైనికుల్ని కోల్పోయినట్టు పాకిస్థాన్ సైన్యం మీడియా విభాగం ఓ ప్రకటనలో తెలిపింది.

పిరికిపంద చర్యలతో ఉగ్రమూకలు బలూచిస్థాన్‌లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, అమాయక ప్రజల్ని టార్గెట్ చేసుకుంటున్నారని తెలిపింది. ఉగ్రవాదుల దుష్ట పన్నాగాలను తిప్పికొట్టామని, 12మంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్టు తెలిపింది. ఈక్రమంలో 18మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఘటన వెనక ఉన్నవారిని చట్టం ముందుకుతీసుకొస్తామని పేర్కొంది. అయితే, ఈ దాడికి బాధ్యత వహిస్తూ ఏ సంస్థా ఇంతవరకు ప్రకటన చేయలేదు.

# స్పేస్ వాక్‌లో విలియమ్స్ కొత్త రికార్డు



భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సరికొత్త రికార్డు సృష్టించారు. అత్యధిక సమయం స్పేస్‌వాక్ నిర్వహించిన మహిళా వ్యోమగామిగా చరిత్ర సృష్టించారు. ఇప్పటివరకు ఆమె 62 గంటల 6 నిమిషాలపాటు ఈ క్రతువులో పాల్గొన్నారు. సునీత.. బుచ్ విల్మోర్ అనే మరో వ్యోమగామి.. 8 రోజుల యాత్ర కోసం గతేడాది జూన్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే వ్యోమనౌకలో సాంకేతిక సమస్య తలెత్తడంతో నాటినుంచి వారు అక్కడే చిక్కుకుపోయారు. గురువారం ఐఎస్ఎస్ వెలుపలికి వచ్చిన వీరిద్దరూ.. కొన్ని మరమ్మతులు నిర్వహించారు. 5 గంటల 26 నిమిషాల పాటు ఇది సాగింది. సునీతకు ఇది 9వ స్పేస్‌వాక్ కాగా.. విల్మోర్కు ఐదోది. మొత్తంమీద 62 గంటల 6 నిమిషాలపాటు సునీత ఈ విన్యాసంలో పాల్గొన్నారు. దీంతో నాసా మహిళా వ్యోమగామి పెగ్గీ విట్సన్ పేరిట ఉన్న రికార్డును ఆమె తిరగరాశారు. పెగ్గీ మొత్తం 60 గంటల 21 నిమిషాలపాటు స్పేస్‌వాక్ నిర్వహించారు.

# ఏఐ రేసులో భారత్!




ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ (ఏఐ)లో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగంనుంచే లభిస్తోంది. 2025నాటికి ఇది 10శాతానికి చేరొచ్చన్నది నిపుణుల మాట. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది.

దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్స్‌టెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. "ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆదిపత్యం ప్రదర్శించడం అవసరం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌టెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం.

భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్ జీపీటీ, డీప్ సీక్ మోడల్స్‌వలే ఇది పనిచేస్తుంది.

ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్ సీక్ 2,000 జీపీయూలు, చాట్ జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్స్‌పై పనిచేస్తున్నారు. దీనికి సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐనుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్ సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# నేడు భారత్-ఇంగ్లండ్ ఐదో టీ20



ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా ఆఖరి పోరుకు సిద్ధమైంది. ముంబై వేదికగా ఈ రోజు జరిగే చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. పుణె వేదికగా జరిగిన నాలుగో టీ20లో సమష్టి ప్రదర్శనతో 15 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా ఇప్పటికే 3-1తో సిరీస్ కైవసం చేసుకుంది. దాంతో ఆఖరి మ్యాచ్ నామమాత్రంగా మారింది.

సిరీస్ కోల్పోయిన ఇంగ్లండ్ చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి ఆత్మవిశ్వాసంతో 3 వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగాలనుకుంటోంది. నామమాత్రపు మ్యాచ్ కావడంతో టీమిండియా కాంబినేషన్‌లో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది. బెంచ్ ఆటగాళ్లకు తుది జట్టులో చోటు ఇవ్వనున్నారు. బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు చేయకున్నా.. బౌలింగ్ కాంబినేషన్‌ను మార్చనున్నారు.

అర్ష్‌దీప్, బిష్ణోయ్ ఔట్..

అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్‌లను తుది జట్టు నుంచి తప్పించనున్నారు. శివమ్ దూబే ఫిట్‌గా ఉంటే హార్దిక్ పాండ్యాకు కూడా రెస్ట్ ఇవ్వనున్నారు. అతని స్థానంలో రమణ్‌దీప్ సింగ్ ఆడనున్నాడు. ఒకవేళ శివమ్ దూబే అందుబాటులో లేకుంటే మాత్రం హార్దిక్ పాండ్యా జట్టులో కొనసాగుతాడు. ప్రధాన పేసర్లుగా మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా బరిలోకి దిగనున్నారు. కంకషన్ సబ్‌స్టిట్యూట్ బరిలోకి దిగి మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చిన హర్షిత్ రాణా.. తనని తప్పించలేని పరిస్థితిని కల్పించాడు.

మరోవైపు సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చి ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన షమీకి ఈ ఆఖరి టీ20లో చోటు దక్కనుంది. వన్డే సిరీస్‌కు ముందు అతను లయను అందుకోవాల్సిన అవసరం ఉంది. బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్ చివరి మ్యాచ్‌లోనైనా రాణించాల్సి ఉంది. స్పిన్నర్లుగా వరుణ్ చక్రవర్తితో పాటు అక్షర్ పటేల్ బరిలోకి దిగనున్నాడు. రమణ్‌దీప్ సింగ్ జట్టులోకి వస్తే వారికి అండగా బౌలింగ్ చేయనున్నాడు.

ఇంగ్లండ్‌తో చివరి టీ20.. భారత తుది జట్టు(అంచనా):

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్యా, రమణ్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, రింకూ సింగ్, హర్షిత్ రాణా, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి.

# 'నిబంధనల మేరకే కంకషన్ సబ్‌స్టిట్యూట్'



ఇంగ్లాండ్‌తో నాలుగో టీ20లో టీమ్‌ఇండియా బౌలర్ హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా రావడం క్రికెట్ వర్గాల్లో కొత్త చర్చకు దారి తీసింది. శివమ్ దూబే స్థానంలో హార్షిత్ బరిలోకి దిగడం సరైందికాదని ఇంగ్లాండ్ వాదించింది. తాజాగా దీనిపై టీమ్‌ఇండియా కోచ్ మోర్నీ మోర్కెల్ క్లారిటీ ఇచ్చాడు. ఈ విషయంలో నిబంధనలు మేరకు తమకున్న అవకాశాలను వినియోగించుకున్నట్లు మోర్నీ మోర్కెల్ వెల్లడించాడు.

'శివమ్ దూబె బ్యాటింగ్ చేస్తుండగా బంతి హెల్మెట్‌కు బలంగా తాకింది. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలోనే కాస్త తలనొప్పి లక్షణాలు మొదలైనట్లు తెలిపాడు. దీంతో అతడికి బదులు మరొకరి పేరును మ్యాచ్ రిఫరీకి సూచించాం. దూబెకు సబ్‌స్టిట్యూట్‌గా వచ్చే ఆటగాడి పేరును ఇచ్చాం. ఆ తర్వాత రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో హర్షిత్ డిన్నర్ చేస్తున్నాడు'

'అతడు చాలా వేగంగా సిద్ధమై ఫీల్డింగ్‌కు వెళ్లాడు. మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అయితే ఇక్కడ ఎవరినైనా ఆడించే అధికారం మాకు లేదు. రిఫరీకి సబ్‌స్టిట్యూట్ పేరును ఇవ్వడం వరకే మా పని. దీనిపై తుది నిర్ణయం మ్యాచ్ రిఫరీదే ఉంటుంది. అది మా చేతుల్లో ఉండదు. రిఫరీ నుంచి అనుమతి రావడం వల్ల ఆ ఛాన్స్ మేం ఉపయోగించుకున్నాం' అని మోర్కెల్ స్పష్టం చేశాడు.

ఇదీ జరిగింది

నాలుగో టీ20కి మొదట ప్రకటించిన తుది జట్టులో హర్షిత్ లేదు. భారత్ ఇన్నింగ్స్‌లో శివమ్ దూబె బ్యాటింగ్ చేస్తుండగా కంకషన్‌కు గురయ్యాడు. దీంతో అతడి స్థానంలో హర్షిత్ రాణాను సబ్‌స్టిట్యూట్‌గా ఎంచుకున్నాడు. అలా బరిలో దిగిన హార్షిత్ మూడు వికెట్లు పడగొట్టి, విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో ఆల్‌రౌండర్ స్థానంలో ఫుల్‌టైమ్ బౌలర్ హర్షిత్ సబ్‌స్టిట్యూట్‌గా రావడం కాంట్రవర్సీ అయ్యింది.

ఐసీసీ రూల్స్ ఎలా ఉన్నాయి?

కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్స్ ప్రకారం ఒకరికి బదులు మరొకరిని ఆడేందుకు మాత్రమే అనుమతించొచ్చు. అయితే, బ్యాటర్ స్థానంలో బ్యాటర్ లేకుంటే బౌలర్ స్థానంలో బౌలర్ లేదా ఆల్‌రౌండర్ స్థానంలో ఆల్‌రౌండర్‌కు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. ఏదైనా జట్టు కోరిక మేరకు ఐసీసీ రిఫరీ ఈ రీప్లేస్‌మెంట్‌కు అనుమతించాల్సి ఉంటుంది. అతడిదే తుది నిర్ణయం కూడా అవుతుంది. అయితే దీనిపై ప్రత్యర్థి జట్టుకు అప్పీలు చేసేందుకు ఏ మాత్రం హక్కు ఉండదు.

# రంజీ ట్రోఫీ.. ఢిల్లీ ఘన విజయం




ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌లో ఢిల్లీ విజయంతో ముగించింది. రైల్వేస్ జట్టుతో శనివారం ముగిసిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో గెలుపొందింది. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఢిల్లీ తరఫున బరిలోకి దిగడంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

స్టార్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ రూల్ తీసుకురావడంతో 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించడంతో కోహ్లీని చూసేందుకు ప్రేక్షకులు ఎగబడ్డారు. అంతర్జాతీయ మ్యాచ్ తరహాలోనే మైదానం మొత్తం నిండిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో ఢిల్లీ భారీ విజయం సాధించినా అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎందుకంటే విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌ను చూడలేకపోయారు.

తొలి ఇన్నింగ్స్‌లో 15 బంతుల్లో 6 పరుగులే చేసి కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. హిమాన్షు సంగ్వాన్ స్టన్నింగ్ ఇన్ స్వింగర్‌తో కోహ్లీని ఔట్ చేశాడు. కనీసం రెండో ఇన్నింగ్స్‌లోనైనా అతని బ్యాటింగ్ చూడాలని ఫ్యాన్స్ భావించారు. కానీ ఢిల్లీ బౌలర్లు ఆ అవకాశమే ఇవ్వలేదు. రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన రైల్వేస్‌ను 114 పరుగులకే ఆలౌటైంది. దాంతో రెండో ఇన్నింగ్స్ ఆడాల్సిన అవసరం లేకుండానే ఢిల్లీ విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రైల్వేస్ తొలి ఇన్నింగ్స్‌లో 241 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఢిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 374 పరుగుల భారీ స్కోర్ చేసింది. కోహ్లీ విఫలమైనా.. ఆయుష్ బదోని(99), సుమిత్ మాథుర్(86) రాణించారు. దాంతో ఢిల్లీకి 133 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో రైల్వేస్ 114 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది.



# చరిత్ర సృష్టించిన నాథన్ లయన్

ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో 7 వికెట్లు తీయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలోనే ప్యాట్ కమిన్స్, రవిచంద్రన్ అశ్విన్‌లను అధిగమించాడు.

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. డబ్ల్యూటీసీ చరిత్రలోనే 200 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా లయన్ 49 మ్యాచ్‌ల్లో 203 వికెట్లు తీసి అతన్ని అధిగమించాడు. ప్యాట్ కమిన్స్ 47 మ్యాచ్‌ల్లో 200 వికెట్లతో తర్వాతి స్థానంలో ఉండగా.. అశ్విన్ 195 వికెట్లతో మూడో స్థానంలో నిలిచాడు. మిచెల్ స్టార్క్(168), జస్‌ప్రీత్ బుమ్రా(156) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

అంతేకాకుండా శ్రీలంక గడ్డపై అత్యధిక వికెట్లు తీసిన విదేశీ బౌలర్‌గా కూడా నాథన్ లయన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను అశ్విన్‌ను అధిగమించాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో ప్రభత్ జయసూర్యను ఔట్ చేసి ఈ ఫీట్ సాధించాడు. శ్రీలంక గడ్డపై నాథన్ లయన్ ఇప్పటి వరకు 39 వికెట్లు తీయగా.. అశ్విన్(38), సయీద్ అజ్మల్(38), షేన్ వార్న్(37), యాసిర్ షా(33) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 242 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 654/6 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఉస్మాన్ ఖవాజా(232) డబుల్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(141), జోష్ ఇంగ్లిస్(102) సెంచరీలతో చెలరేగారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో165 పరుగులకే కుప్పకూలింది. మాథ్యూ(5/63) ఐదు వికెట్లు తీయగా.. నాథన్ లయన్(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. దాంతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 247 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

# అరుణ్ జైట్లీ స్టేడియంలో భద్రతా వైఫల్యం

## కోహ్లీ కోసం మైదానంలోకి దూసుకొచ్చిన ఫ్యాన్స్?

టీమ్‌ఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటం వల్ల ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు పోటెత్తారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ, అతడిని చూసేందుకూ ఫ్యాన్స్ మైదానానికి భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత చర్యలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించింది. సెక్యూరిటీని దాటుకొని మ్యాచ్ మధ్యలో ముగ్గురు అభిమానులు విరాట్‌వైపు మైదానంలోకి దూసుకొచ్చారు.

శనివారం విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. కోహ్లీ పాదాలను తాకేందుకు యత్నించారు. తొలి రోజు ఆటలోనూ ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ భద్రత విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెండు సార్లు స్టార్ ప్లేయర్ విషయంలో భద్రతా వైఫల్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు?

రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ తొలి ఇన్నింగ్స్‌లో (6) సింగిల్ డిజిట్‌కే ఔటయ్యాడు. సంగ్వాన్ బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ బంతిని ఆడటంలో విఫలమైన కోహ్లీ వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి విఫలమైన స్టార్ బ్యాటర్ల తాజా జాబితాలో కోహ్లీ కూడా చేరిపోయాడు. ఇంతకుముందు రౌండ్ మ్యాచ్‌లో రిషభ్ పంత్, రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కూడా రాణించలేకపోయారు.






# ఆ స్టూడెంట్‌కు న్యాయం జరగాలి

తోటి విద్యార్థుల ర్యాగింగ్ తట్టుకోలేక కేరళకు చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరినీ కలచివేస్తోంది. దీనిపై నటి సమంత తాజాగా స్పందించారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన గురించి తెలిసి తాను షాకైనట్లు చెప్పారు. "ఇది 2025.. అయినప్పటికీ ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలున్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది



విద్యార్థులు మౌనంగా బాధపడుతూ ఉన్నారు. మనం ఎక్కడ విఫలమవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నా. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారినుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తెలిపారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ పెట్టారు. మరోవైపు, కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. బాధ్యులను వెంటనే గుర్తించి.. తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## నా దారికి వచ్చేశాను..

సంక్రాంతికి విడుదలైన తన సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' విజయం తమకు పాఠం నేర్పిందని నిర్మాత దిల్ రాజు పేర్కొన్నారు. కాంబినేషన్ చిత్రాలంటూ నాలుగైదేళ్లుగా తడబడుతున్నామని, ఈ సినిమాతో మళ్లీ తమ దారిలోకి తాము వచ్చేశామని అన్నారు. ఈ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్‌లో ఆయన మాట్లాడారు. "మా బ్యానర్లో దర్శకుడు అనిల్ రావిపూడి ఆరు చిత్రాలు చేశాడు. కథల విషయంలో మేం పెద్దగా చర్చించుకోం. టీ తాగుతూ స్టోరీ రఫ్‌గా వినిపిస్తుంటాడు. ఆయన విషయంలో మేమెప్పుడూ ఒత్తిడి ఫీలవ్వలేదు. పడిపోతున్న మమ్మల్ని ఈ సినిమాతో అనిల్ పైకి తీసుకొచ్చాడు. కొవిడ్ నుంచి గతుకురోడ్డుపై ప్రయాణిస్తున్న మమ్మల్ని తారు రోడ్డుపైకి ఎక్కించాడు. మరో పదేళ్లు తిరుగులేకుండా సినిమాలు చేస్తాం. తప్పకుండా విజయాలు వస్తాయి. బడ్జెట్ కాదు కథే ముఖ్యం. కానీ, ఆ విషయాన్ని మర్చిపోతుంటాం. మా ప్రయాణం కథా బలమున్న చిత్రాలతోనే మొదలైంది. కొత్త దర్శకులతో మేం నిర్మించిన ఎన్నో చిత్రాలు క్లాసిక్గా నిలిచాయి. కొన్నాళ్లుగా కాంబినేషన్ల సినిమాలు చేస్తూ వచ్చిన మేము, మళ్లీ మా దారిలోకి వచ్చేశాం" అని అన్నారు.

## హీరోగా సైఫ్ తనయుడు..

సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ తెరంగేట్రానికి రంగం సిద్ధమైంది. ఆయన్ని హీరోగా పరిచయం చేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది. ఖుషీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. 'నాదానియన్' అనే పేరు ఖరారు చేశారు. షోనా గౌతమ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ధర్మాటిక్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై కరణ్ జోహార్, అపూర్వ మెహ్రా దీన్ని నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఇది సిద్ధం కానుందని సమాచారం.



ఇబ్రహీం అలీఖాన్ ఎంట్రీపై ఇప్పటికే పలుమార్లు వార్తలొచ్చాయి. ఈక్రమంలోనే ఇబ్రహీంను హీరోగా పరిచయం చేయడాన్ని ఉద్దేశించి కొన్ని రోజుల క్రితం బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. సైఫ్ కుటుంబంతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఇబ్రహీం తల్లి అమృతాసింగ్ గురించి ప్రస్తావించారు. తన చిన్న వయసులో అమృతను తొలిసారి కలిశానని... ఆమె ఎంతో ఆత్మీయంగా మాట్లాడారన్నారు. ఆమె తనయుడిని హీరోగా పరిచయం చేయడం తనకెంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇక, ఖుషీకపూర్ విషయానికి వస్తే శ్రీదేవి చిన్న కుమార్తెగా ఆమె ఎంట్రీ ఇచ్చారు. 2023లో విడుదలైన 'ది ఆర్చిస్'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు ఆమె. అది డైరెక్ట్‌గా ఓటీటీలో విడుదలైంది. ఇందులో ఆమె నటనతో ఆకట్టుకున్నారు. ఆమె నటించిన రెండో చిత్రమే 'లవ్యపా'. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది.

## మా అనుబంధాన్ని సోషల్‌మీడియా జడ్జి చేయలేదు..



బాలీవుడ్ నటి, నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా ఇటీవల హిందీ బిగ్‌బాస్ కార్యక్రమంలో సందడి చేసిన విషయం తెలిసిందే. దాదాపు కార్యక్రమం చేరిన తర్వాత ఆమె షో నుంచి ఎలిమినేట్ అయ్యారు. తాను కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో మహేశ్ బాబు తన గురించి ఒక్క పోస్ట్ కూడా పెట్టకపోవడంపై ఆమె స్పందించారు. సోషల్మీడియాలో పోస్ట్ పెడితేనే అనుబంధాలు ఉన్నట్లు కాదని అన్నారు. "పోస్ట్ పెడితేనే మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని.. లేకపోతే ఏవో వివాదాలు ఉన్నాయని అనుకోవడం కరెక్ట్ కాదు. మనుషుల మధ్య అనుబంధాన్ని సోషల్ మీడియా పోస్టు ఆధారం చేసుకుని అంచనా వేయకూడదు. ఆన్లైన్ వేదికగా పరస్పరం ప్రేమాభిమానాలను వ్యక్తం చేసుకునే వ్యక్తులం కాదు మేము. నన్ను నేను నిరూపించుకోవడానికి ఆ కార్యక్రమానికి వెళ్లా. అంతేకానీ, నమ్రత సోదరిగానో లేదా మహేశ్‌బాబుకు మరదలిని కావడం వల్లనో కాదు. ఆయన సూపర్‌స్టార్. ఎంతో పాపులర్ అయినంత మాత్రాన నా కెరీర్లో భాగం కాదు కదా..? మహేశ్, నమ్రతలు ప్రైవేట్ వ్యక్తులు. ఇతరులతో త్వరగా కలవరు. అది చూసి చాలామంది పొగరు అనుకుంటారు. అందులో ఎలాంటి నిజం లేదు. వాళ్ళు ఎంతో మంచివారు. మహేశ్ చాలా కూల్. అవసరమైన సమయంలో అండగా నిలబడతాడు" అని శిల్పా తెలిపారు.

## సాయిపల్లవికి విశ్రాంతి..



సాయిపల్లవి అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి తెలిపారు. ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమానికి ఆమె హాజరుకాకపోవడంపై ఆయన స్పందించారు. "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్నారు. అయినప్పటికీ ఆమె సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజుల పాటు బెడ్‌రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని తెలిపారు.

నాగచైతన్య- సాయిపల్లవి జంటగా చందు మొండేటి రూపొందించిన చిత్రం 'తండేల్'. 'లవ్ స్టోరీ' తర్వాత సాయిపల్లవి - చైతన్య కలిసి నటిస్తోన్న చిత్రమిది. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జితల్లిగా సాయిపల్లవి సందడి చేయనున్నారు. బన్నీవాసు నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫిబ్రవరి 7న ఈ సినిమా విడుదల కానుంది.

# తరువాత.. కార్తికేయ-3

టాలీవుడ్‌లో తెరకెక్కిన 'కార్తికేయ-2' ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన చిత్రంలో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించాడు. సినిమా బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. ఇక సినిమాలో కథకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. శ్రీకృష్ణునికి సంబంధించి ఇందులో చూపెట్టిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే, ఈ సినిమాకు మరో సీక్వెల్ 'కార్తికేయ-3'ని తెరకెక్కించబోతున్నట్లు చందూ మొండేటి గతంలో వెల్లడించాడు. అయితే, ఇప్పుడు తండేల్ మూవీ రిలీజ్ తర్వాత తాను కార్తికేయ-3 మూవీపై ఫోకస్ పెడతానని చెప్పారు. ఇక ఈ మూవీ కోసం తన దగ్గర అద్భుతమైన కథ రెడీగా ఉందని.. ఈ కథ శ్రీకృష్ణుడి చుట్టూ తిరుగుతుందని తెలిపారు. దీంతో ఈ సినిమాలో ఎలాంటి కథ ఉండబోతుందా..ఇందులో శ్రీకృష్ణుని గురించి ఎలాంటి విషయాలు చూపెడతారా? అనేది ఆసక్తికరంగా మారింది. కార్తికేయ-3ని చందు ఎప్పుడు మొదలెడతాడో చూడాలి.

